సీమవార్త

రాయల సీమ

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4

ఆదివారం 1 నవంబర్ 2026

జనసేన జెండా నీడకు... చేనేత తెలుగు తమ్ముళ్లు.

జనసేన తీర్థం పుచ్చుకున్న... మాజీ వార్డ్ మెంబర్ అంబే సత్యనారాయణ.

జనసేన కండువా వేసి ఆహ్వానించిన... మండల కన్వీనర్ సంతోష్,జిల్లా కార్యదర్శి సురేష్.

గోరంట్ల అక్టోబర్ 31 సీమ వార్త.





గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ అంబే సత్యనారాయణ, మైలారి ఈశ్వరయ్యలు మండల జనసేన పార్టీ నాయకుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుంచి జనసేనలోకి చేరారు. సందర్భంగా శనివారం చౌడేశ్వరి కాలనీలోని సత్యనారాయణ నివాసం వద్ద జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్ జిల్లా కార్యదర్శి సురేష్ లు సత్యనారాయణ మరియు ఇస్రాయిలకు పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమతూరు వెంకటేష్ కార్యక్రమాల కమిటీ సభ్యులు పొగతోట వెంకటేష్ చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు గోవిందప్ప గాజుల రమేష్ లు పార్టీలో చేరిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలు నచ్చి ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి జనసేన పార్టీ లోకి చేరుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



రాప్తాడు ఘటన రాక్షసత్వం..!!

.....రాప్తాడు ఘటనపై తక్షణమే స్పందించిన ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్

....గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు..

....గోపికను బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలింపు

....బాధిత విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై సమీక్ష..

....కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా



ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త :

అనంతపురం జిల్లా రాప్తాడులోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులపై జరిగిన అమానుష దాడి ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. పాఠశాల తరగతి గదిలోనే విద్యార్థినులపై రంపంతో దాడి చేయడం అత్యంత దారుణమని, ఈ ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించి, వారు త్వరగా కోలుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడి అనంతపురం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు గోపిక, లక్ష్మిలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఇరువురి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిలో చోటుచేసుకుంటున్న మార్పులపై వైద్యులతో సమీక్షించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, చికిత్సలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అవసరమైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యాధికారులకు స్పష్టం చేశారు. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినుల కుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యం చెప్పారు. ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారి కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించే విషయంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు.పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులపై ఇలాంటి దాడికి పాల్పడటం అత్యంత అమానుషమని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. విద్యార్థినులపై దాడికి పాల్పడిన నిందితుడిని చట్టప్రకారం కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థినుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బాధిత విద్యార్థినుల - మిగతా3లో

అనంతలో అమానుషం...


చెక్కలు కోసే మిషన్ తో గొంతు కోశాడు..!!


....రాప్తాడు ఉన్నత పాఠశాలలో కలకలం

....పదో తరగతి విద్యార్థినిపై ఉన్మాది దాడి

....గొంతు కోసిన దుండగుడు









అనంతపురం అక్టోబర్ 31 సిమ వార్త

రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం కలకలం చోటుచేసుకుంది. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ ఉన్మాది చెక్క మొద్దులు కోసే మిషన్‌తో దాడికి పాల్పడినట్లు సమాచారం.

ఈ ఘటనలో గోపిక లక్ష్మి అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. దాడి ఘటనతో పాఠశాల ప్రాంగణంలో భయాందోళనలు నెలకొన్నాయి. తరగతి గదిలోనే ఆ విద్యార్థి ఉన్మాధి చేతి తీవ్రంగా గాయపడి నరకయాతన అనుభవించిన సంఘటన మానవత్వానికి మచ్చ తెచ్చేలా ఉంది.

జగన్ కోసమే జగన్ సైన్యం వెంట..!!


....బుకపట్నంలో టీడీపీకి షాక్...వైసీపీ వైపు వలసలు

....30 మందికి కండువా కప్పిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలి

....జగన్ పాలనే మళ్లీ కావాలి : చేరికల్లో కార్యకర్తలు

పుట్టపర్తి, అక్టోబర్ 31 (సీమవార్త బ్యూరో) :

శ్రీ సత్యసాయి జిల్లా బుకపట్నం మండలం మదిరేబైలు తాండ, రెడ్డివారిపల్లి తండా గ్రామాలకు చెందిన 30 మంది టీడీపీ కార్యకర్తలు శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరు మొత్తం 5 కుటుంబాలకు చెందిన వారు. పుట్టపర్తిలోని వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వారికి శ్రీధర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీడీపీ నాయకులు ఎం. రాజుకుమార్ నాయక్, బి. రవినాయక్, ఎం. బాలు నాయక్, ఎం. విజయ్ నాయక్, ఎం. అమరనాథ్ నాయక్, ఎం. రమణ నాయక్, బి. రమణ నాయక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు, వైసీపీ సంక్షేమ విధానాలకు ఆకర్షితులై చేరుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందని, గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని, వారి సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్‌సీపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగన్ నాయకత్వంపై నమ్మకంతోనే చేరుతున్నామని, శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి పని చేస్తామని చేరిన కార్యకర్తలు తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికలు సార్వత్రిక ఎన్నికలకు రిహార్సల్స్.

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, ఉమారాణి, పరమేష్.





ధర్మవరం అక్టోబర్ 31 సీమ వార్త; ప్రస్తుతం జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు రాబోవు సార్వత్రిక ఎన్నికలకు రిహార్సల్ వంటివని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గపు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఉమారాణి,కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మవరం రూరల్ మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ అటు దేశంలో ఇటు రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని,రైతులు బాగుపడాలంటే వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో అటు కేంద్రంలో,ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన చారిత్రిక ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు.వ్యవసాయం గిట్టుబాటు గాక రైతులు అప్పుల ఊబిలో కూ రుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అన్నారు. అప్పుల ఊబి నుండి రైతులు గట్టెక్కాలి అంటే రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలన్నారు.కర్ణాటకలో,తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసి రైతులనుఆదుకుంటున్నాయన్నారు.ఆంధ్రప్రదేశ్లో కూడా రైతు రుణమాఫీ కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. బియ్యము,పప్పు దినుసులు,వంట నూనెలు ఉల్లి,మిర్చి, చక్కెర తదితర నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యునికి అందుబాటులో లేవు . పెట్రోల్, డీజిల్ వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి.ఈ సంవత్సర కాలంలో ఎరువుల ధరలు 50 శాతం నుంచి నూరు శాతం వరకు పెరిగాయి.ధరలు తగ్గాలంటే, సామాన్య ప్రజలు ఊరట చెందాలి అంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి.గత 12 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఎవరికి మనశ్శాంతి లేదు . వైకాపా టిడిపి పార్టీలు రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశాయి.ఆటవిక రాజ్యం నడుస్తోంది. ప్రజాస్వామ్యం పట్టపగలు ఖూనీ అవుతుంది .రాష్ట్రంలో శాంతి సామరస్యాలు వెల్లి విరియాలంటే,ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలి అంటే అది కాంగ్రెస్తోనే సాధ్యం. పై కారణాల దృష్ట్యా స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో ధర్మవరం జడ్పిటిసి కాంగ్రెస్ అభ్యర్థి సుధారాణి, అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ,వేమయ్య, చాగలేటి వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో శ్రీ మల్లికార్జున స్వామి పట్టుకెళ్లింపు ప్రదర్శన..

భక్తిశ్రద్ధలతో స్వాముల ఊరేగింపు





యాడికి అక్టోబర్ 31 (సీమ వార్త) యాడికి మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో శ్రీ మల్లికార్జున స్వామి పట్టుకెళ్లింపు ప్రదర్శన నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం సాయంకాలం యాడికి మండలంలో స్వాముల ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీ విద్యా ప్రసన్న స్వామీజీ వారు యాడికి మండలానికి విచ్చేశారు. స్వామీజీ రాకతో మండలంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.ముఖ్యంగా శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణ కార్యక్రమం రేపు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. స్వాముల ఊరేగింపు, పట్టుకెళ్లింపు ప్రదర్శనతో యాడికి మండలంలో భక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు, స్వాములు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

అనాధలకు నిరాశ్రయులకు వృద్ధులకు పేదలకు ఆకలి అని అలమటించే వారికి...

నేనున్నాను అంటూ అండగా నిలుస్తున్న అగాపే ఆశ్రమం



యాడికి అక్టోబర్ 31 (సీమ వార్త) యాడికి మండలకేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో పెనుగొండ ఎంపీడీవో గిద్దలూరు ఎర్రి స్వామి భార్య సుశీల వీరి కుమార్తె సాయి శ్రీ పుట్టినరోజు శుభ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు.గతంలో కూడా ఎన్నో మార్లు వారి కుటుంబంలో జరిగే ఏ సందర్భం అయినా ,ఏ వేడుకలు ఉన్న ఆశ్రమంలో అన్నదానం చేశారని ఫౌండర్ తెలిపారు.ఈసారి కూడా వారి కుమార్తె సాయిశ్రీ పుట్టినరోజు సందర్భంగా దూర ప్రాంతంలో ఉంటున్నప్పటికీ అగాపే ఆశ్రమాన్ని సంప్రదించి ఆశ్రయం పొందుకుంటున్న వృద్ధులందరికీ కూడా ప్రేమ విందు ఏర్పాటు చేయించి పెద్దలకు నిరాశ్రయులకు అన్నదానం చేశారు.ఇందు నిమిత్తమై ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమం లోని వారంతా ఎంపీడీవో ఎర్రి స్వామి కుమార్తెకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, కుటుంబానికి అభినందనలు తెలిపారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం



అమరాపురం, అక్టోబర్ 31 ప్రభాతవార్త మండలంలోని ఉదుగూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-2 వైకాపా అభ్యర్థి రాజేష్ ఎన్నికల ప్రచారం శనివారం ఉత్సాహంగా నిర్వహించారు.

హలుకూరు--2ఎంపీటీసీ అభ్యర్థి రాజేష్ మరియు స్థానిక వైకాపా నాయకులతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైకాపా అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంత రాజుకు మరియు ఎంపిటిసి గా తనకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా నాయకులతో పాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

ధర్మవరం సిడిపిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.

ఎ. శ్యామ్ ప్రసాద్.



ధర్మవరం అక్టోబర్ 31 సీమ వార్త; ధర్మవరం పట్టణంలోని ఎర్రగుంటలో గల సిడిపిఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్, వివిధ రికార్డులను, ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది విధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పోషకాహార కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సరుకులు నాణ్యతతో, నిర్దేశిత పరిమాణంలో క్రమం తప్పకుండా పంపిణీ చేయాలి అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఎప్పటికప్పుడు బరువు, ఎత్తు కొలతలు తీసి తీవ్ర లోపపోషణ ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సిడిపిఓ, సూపర్ వైజర్లు తరచుగా క్షేత్రస్థాయిలో అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించి, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ ఆకస్మిక తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం సిడిపిఓ లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించుకోవాలి.

వన్ టౌన్ సీఐ రెడ్డప్ప



ధర్మవరం అక్టోబర్ 31 సీమ వార్త ; మున్సిపల్ ఎన్నికలను సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని పట్టణ ప్రజలకు వన్టౌన్ సీఐ రెడ్డప్ప సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవంబర్ ఒకటవ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడే మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ ఎన్నికలకు తమ ఓటు హక్కును ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు. ఓటు హక్కు లేని వ్యక్తులు ఎన్నికల సమయంలో అనుమతి లేకుండా ప్రవేశించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేయడం శాంతి పద్ధతులకు విఘాతం కలిగించే చర్యకు పాల్పడితే కఠినంగా చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఎన్నికల నియమా వాళ్ళని ఉల్లంఘించిన, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించిన, లేదా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడిన కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున పట్టణ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును పోలింగ్ కేంద్రాలలో వేసి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కల్లూరులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఇంటింటా ప్రచారం

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థన





లేపాక్షి అక్టోబర్ 31 సీమ వార్త : లేపాక్షి మండలం లోని కల్లూరు గ్రామంలో శనివారం వైఎస్సార్సీపీ ఆధ్వ ర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి జడ్పీటీసీ అభ్యర్థి వెంకటమ్మ, కల్లూరు, నాయన పల్లి పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థి నాగిరెడ్డికి మద్ద తుగా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేపట్టారు.ఈ కార్య క్రమంలోహిందూపురం వైఎస్సార్సీపీ బీసీ సెల్ అధ్యక్షుడు మానేంపల్లి రామాంజనేయులు, వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ శ్యాం ప్రసాద్ , బైరాపురం రవీంద్ర రెడ్డి, నాయనపల్లి తిప్పన్న, రామంజి నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి అభ్యర్థుల గురించి ప్రజలకు వివరించి, ఎన్నికల్లో తమ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సంద ర్భంగా నవంబర్ 5న జరిగే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అభ్యర్థు లను భారీ మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలికను తల్లిదండ్రుల వద్దకు చేర్చిన టూ టౌన్ పోలీసులు

సకాలంలో స్పందించిన ధర్మవరం టూ టౌన్ పోలీసులు



ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త : తాడిపత్రిలోని ఓ ప్రైవేట్ కళాశాల హాస్టల్ నుంచి బయటకు వచ్చి ధర్మవరం చేరుకున్న తొమ్మిదో తరగతి బాలికను టూ టౌన్ పోలీసులు సకాలంలో గుర్తించి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు.వివరాల్లోకి వెళితే.. ధర్మవరం పట్టణంలోని కొత్తపేట రామ్నగర్కు చెందిన సాయి దుర్గ అనే బాలికను ఆమె తల్లి వారం రోజుల క్రితం తాడిపత్రి మండలం తిమ్మారంపేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో తొమ్మిదో తరగతిలో చేర్పించింది.అయితే హాస్టల్లో ఉండటం ఇష్టం లేని బాలిక సోమవారం మధ్యాహ్నం తన ఆధార్ కార్డుతో కళాశాల నుంచి బయటకు వచ్చి తాడిపత్రి నుంచి బస్సులో ధర్మవరం చేరుకుంది. ఈ క్రమంలో బాలిక ఏడుస్తూ ఉండటాన్ని గమనించిన ఓ ప్రయాణికుడు ఆర్టీసీ కంట్రోల్ రూమ్కు సమాచారం అందించాడు.అక్కడి నుంచి టూ టౌన్ పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు వెంటనే స్పందించి బాలికను గుర్తించారు. ఆమె వివరాలు సేకరించి, తల్లిదండ్రులకు సమాచారం అందించి సురక్షితంగా వారి వద్దకు చేర్చారు.ఈ సందర్భంగా బాలిక సాయి దుర్గ మాట్లాడుతూ,తనకు హాస్టల్లో ఉండటం ఇష్టం లేదని,ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పినా అక్కడే చేర్పించారని తెలిపింది. హాస్టల్లోని పరిస్థితులు తనకు నచ్చకపోవడంతో అక్కడి నుంచి బయటకు వచ్చినట్లు వెల్లడించింది. మరోవైపు,తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక కళాశాల నుంచి బయటకు ఎలా వచ్చిందనే అంశంపై టూ టౌన్ పోలీసులు కళాశాల యాజమాన్యాన్ని విచారిస్తున్నట్లు తెలిసింది. బాలికను గుర్తించి, ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకముందే సురక్షితంగా తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో చొరవ చూపిన టూ టౌన్ పోలీసుల చర్యపై పలువురు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.

ఎంపీటీసీల ముమ్మర ప్రచారంలో సీసీ హరి

-- తెదేపా అభ్యర్థులకు ఓటేసి అభివృద్ధికి బాటలు వేద్దాం సీసీ హరి



సోమందేపల్లి అక్టోబర్ 31 సీమ వార్త కూటమి అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే ప్రజల సమస్యలు పరిష్కరించి మరింత అభివృద్ధి చేస్తామని టిడిపి నాయకుడు సిసి.హరి పేర్కొన్నారు. శనివారం గాంధీ నగర్ లో 1వ బ్లాక్ ఎంపీటీసీ అభ్యర్థి సాయి లీల లవ్లీ సతీష్ తరపున ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి సవిత ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. సీసీ హరి తెదేపా శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలలో తెదేపా జడ్పీటీసీ జయంతి సిద్దలింగప్ప, ఎంపీపీ నీరుగంటి చంద్రశేఖర్, 14 మంది ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో శివ శంకర్ యాదవ్, వడ్డే శివప్ప, రంగన గోపాల్, ఆకుల రమణ, మహేంద్ర, మద్దిలేటి, బొగ్గు మోహన, అనిల్ కుమార్, రాము, మైలారప్ప, మంజు, శ్రీనివాసులు, రామాంజి, మన్సూర్, సజ్జ రాయుడు, అశోక్, నటరాజ్, ఉప్పర బావయ్య, ఉప్పరశంకర, జయరాం లు ఉన్నారు.

హాస్టల్లో ఉండడం ఇష్టం లేని బాలికను తల్లిదండ్రులకు అప్పగింత.

తల్లితండ్రుల వద్దకు చేర్చిన టూ టౌన్ పోలీసులు.



ధర్మవరం అక్టోబర్ 31 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని కొత్తపేట రామ్ నగర్ లో ఉంటున్న సాయి దుర్గ అనే బాలిక తాడిపత్రిలోని తిమ్మరాం పేటలోని ఓ ప్రైవేట్ కళాశాలలో తల్లి వారం రోజుల కిందట 9వ తరగతిలో చేర్పించి వచ్చింది. ఆ తర్వాత వారం రోజులు ఉన్న ఆ బాలిక ఇష్టం లేక సోమవారం మధ్యాహ్నం తన ఆధార్ కార్డుతో తాడిపత్రి నుంచి ధర్మారానికి బస్సులో చేరుకుంది. అనంతరం ఆ పాప ఏడుస్తున్న విషయాన్ని గమనించి ఓ ప్రయాణికుడు ఆర్టీసీ కంట్రోల్ రూమ్ వద్దకు తెలియజేశాడు. తదుపరి టూ టౌన్ పోలీసులకు సమాచారం అందించగా, ఆ పాపను వివరాలు కనుక్కొని తల్లిదండ్రుల వద్దకు సకాలంలో చట్ట ప్రకారం చేర్పించారు. నేటి ఈ పరిస్థితుల్లో ఇటువంటి బాలిక ఆ పాఠశాల నుండి ఎలా బయటికి వచ్చింది అన్న విషయంపై ఆ పాఠశాల యాజమాన్యంతో పోలీసులు విచారణ చేపట్టారు. సాయి దుర్గ మాట్లాడుతూ నాకు హాస్టల్లో ఇష్టం లేదని మా తల్లిదండ్రులకు తెలిపిన కూడా, అక్కడే చేర్చారని, అక్కడ పరిస్థితులు నాకు నచ్చలేదని చెప్పింది. మొత్తం మీద ఓ బాలికను తల్లిదండ్రుల వద్దకు చేర్చడంలో టూ టౌన్ పోలీసులు చొరవ చూపడంలో అందరి ప్రశంసలు అందుకుంటున్నారు.

మైలాపురంలో టీడీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఇంటింటి ప్రచారం జోరు!

ఓటర్లను కలుస్తూ ఆశీర్వదించాలని అభ్యర్థించిన ఎంపీటీసీ అభ్యర్థి అశ్విని





బొమ్మనహల్, అక్టోబర్ 31 (సీమవార్త): బొమ్మనహల్ మండలంలోని కొలగానహళ్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మైలాపురం గ్రామంలో శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ అభ్యర్థి అశ్విని గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎన్నికల గుర్తులను ఓటర్లకు చూపిస్తూ, తమకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని చెబుతూ ఓటర్ల మద్దతు కోరారు. మహిళలు, యువకులు, గ్రామ పెద్దలను కలుస్తూ ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ నాయకులు వడ్డే రామాంజనేయులు, బోరు నాగరాజు, కావలి ప్రభాకర్ నాయుడు, కావలి రమేష్, కావలి సత్యనారాయణ, కావలి రామన్న, కొత్తూరు తిమ్మప్ప, కొత్తూరు వెంకటేశులు, కుమ్మరి ఎర్రిస్వామి, కుమ్మరి ప్రకాష్తో పాటు మైలాపురం, కొలగానహళ్లి గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ కాదు కదా ....ఫోర్ కూడ కొట్టలేకపోయింది..

....రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం..

....ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించండి

....దళిత కాలనీ యందు ఉన్న భారత రాజ్యాంగ నిర్మాతా బీ ఆర్. అంబేద్కర్ శిలా విగ్రహానికి పూల మాలలు వేయడము తో దళితుల్లో పెరిగిన ఉచ్చహం..



రొద్దం అక్టోబర్ 31 సీమవార్త: గత సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు చేర్చి ప్రస్తుతం సూపర్ ఫోర్ కూడా కొట్టలేక ప్రజలను మోసం చేస్తోందని జెడ్పిటిసిఅభ్యర్థి కలిపి నాగేంద్ర ,ఎంపీటీసీఅభ్యర్థి టీ. నరహరి మరియు మండల స్థానిక నాయకులు విమర్శించారు. అభివృద్ధి, సంక్షేమ అంటే జగన్ తోనే సాధ్యము అని ప్రజలకు మరొక సారి గుర్తు చేశారు. అలాగే దళిత కాలనీ యందు ఉన్న రాజ్యాంగం నిర్మాతా బీ ఆర్ అంబేద్కర్ శిలా విగ్రహం కు పూల మాలలు వేసి నివాళులు అర్పించి దళిత కాలనీ యందు ప్రచారం మొదలు చేయడముతో దళితుల్లో మరింత ఉచ్చహము తో మహాలలు నీరాజనాలు పలికి యంపీ టీ సీ అభ్యర్థి భార్యకు, జడ్ పీ టీ సీ అభ్యర్థి భార్యకు ఓ ఆడ బిడ్డాలాగా పసుపు కుంకుమ ను, పూలు చ్చి ఆధారించారు. మండల పరిధి లోని పీ కొత్తపల్లి, పీ రొప్పాలా, మరియు దళిత కాలనీ లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ప్రజా సంక్షేమం పథకాలు మరింత ప్రజలకు దక్కుతాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న టిడిపి సంక్షేమం,అభివృద్ధి అమలు చేసింది శూన్యమన్నారు. భవిష్యత్తులో జగనన్న పాలన వస్తే ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని ఓటర్లకు గుర్తు చేశారు. ప్రచారంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ కాదు కదా సూపర్ ఫోర్ కూడ కొట్టలేకపోయింది

రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించండి



ఓబులదేవరచెరువు (నవంబర్1)సీమవార్త: గత సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు చేర్చి ప్రస్తుతం సూపర్ ఫోర్ కూడా కొట్టలేక ప్రజలను మోసం చేస్తోందని జెడ్పిటిసి,ఎంపీటీసీ అభ్యర్థులు రాజు నాయుడు,కుర్లి దామోదర్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన ఓడి చెరువులో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ప్రజా సంక్షేమం పథకాలు మరింత ప్రజలకు దక్కుతాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న టిడిపి సంక్షేమం,అభివృద్ధి అమలు చేసింది శూన్యమన్నారు. భవిష్యత్తులో జగనన్న పాలన వస్తే ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని ఓటర్లకు గుర్తు చేశారు. ప్రచారంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ ఇంటింటి ప్రచారం



ఓబులదేవరచెరువు (నవంబర్1)సీమవార్త: జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గాజుగుంటపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రధాన పార్టీలు సామాన్య ప్రజలకు న్యాయం చేయడం లేదని అన్నారు.జడ్పిటిసి గా తనను గెలిపిస్తే ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలతో పోరాడి వారికి అవసరమైన సౌకర్యాలు అందించే కృషి చేస్తానన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారికి ప్రస్తుత ప్రభుత్వాలు సరైన న్యాయం చేయడం లేదన్నారు. ప్రజా న్యాయం కోసం పోరాడి సమాజ సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్వతంత్ర అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.

దూకుడు పెంచిన జడ్పీటీసీ యశోద కేశవయ్య.....ఎంపీటీసీ అభ్యర్థి బోయ రామకృష్ణ...



పెనుకొండ అక్టోబర్ 31సీమవార్త. స్థానిక ఎన్నికల్లో పెనుకొండ జడ్పీటీసీ యశోద కేశవయ్య...దుద్దెబండ ఎంపీటీసీ రామకృష్ణ లు శనివారం ప్రచారంలో దూకుడు పెంచారు. గొందిపల్లి భారీ ఎత్తున టీడీపీ శ్రేణులను తోడుగా తీసుకొని గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. మంత్రి సవిత నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన గెలుపుకు పాటు పడాలని కోరారు. టీడీపీ నాయకులు లక్ష్మీనారాయణరెడ్డి, పోతిరెడ్డి, వడ్డే శ్రీనివాసులు, గొందిపల్లి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేతగాని చెరువు ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారం

-- అభివృద్ధి చూసి ఓటు వేయండి.



సోమందేపల్లి అక్టోబర్ 31 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని కీతగాని చెరువు గ్రామంలో తెదేపా ఎంపీటీసీ అభ్యర్థి లోకేంద్ర ముమ్మర ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.అభివృద్ధిని చూడండి భవిష్యత్ కు నాంది పలకండని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరిగిందని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.గంగరాజు, శివన్న, సంజయ్ కుమార్, క్రిష్టప్ప, గంగాధర, భాస్కర్, హనుమంతు ప్రచారంలో పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను మెజారిటీతో గెలిపించండి



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త మండల వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కెంచ్చు యాదవ్ , మాజీ ఎంపీపీ బసవరాజ్ తెలిపారు. ఈ వారం నియోజకవర్గ పరిధిలోని అగళి మండలం కొమరెపల్లి గొల్లహట్టి గ్రామ పంచాయతీలో కూటమి జడ్పీటీసీ,ఎంపీటీసీ, ఎన్నికల ప్రచారం జోరు గా నిర్వహించారు. జడ్పిటిసి అభ్యర్థి ప్రమీలమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.పసుపు జెండా మన గుర్తింపు అని తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించి ప్రజల ఆశీస్సులే మన బలం! ధూం ధాం టీడీపీ నినాదాలతో హోరెత్తుతున్న గ్రామం! ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కూటమి ప్రచారం జోరుగా నిర్వహించారు.

యంపీ పీ అభ్యర్థి కే. మంజునాథ్ గెలుపు కోసం సైకిల్ స్పీడ్ పెంచిన కూటమి నేతలు....

పాతర్లపల్లి లో కూటమి ప్రచారానికి అపూర్వ స్పందన...

ఇంటింటా ప్రచారం.. యంపీ పీ అభ్యర్థి కే. మంజూనాథ్ కు పాతర్లపల్లి గ్రామ ప్రజలు ఆత్మీయ స్వాగతం....

రొద్దం అక్టోబర్ 31(సీమ వార్త) రొద్దం మండల యంపీ పీ అభ్యర్థి కే. మంజూనాథ్ గెలుపు కోసం మండల కూటమి నేతలు సైకిల్ స్పీడ్ పెంచారు.పాతర్లపల్లి గ్రామములో కూటమి నేతలు ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది.మండల యంపీ పీ అభ్యర్థి కే. మంజూనాథ్ గెలుపు కోసం శనివారం పాతర్లపల్లి గ్రామములో మండల కూటమి నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు సైకిల్ గుర్తుకి మీ యొక్క అమూల్య మైన ఓటును వేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థి గా నన్ను గెలిపించండి మన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ధ్వారా అధిక నిధులు అడిగి మన రొద్దం మండలాన్ని మరింత అభివృద్ధికి కష్ట పడతానని ఓటర్లకు వివరించారు. మీయొక్క సమస్యలతో మండల పరిషత్ కార్యాలయం కు వస్తే ఎప్పుడు మీకు అందుబాటులో ఉండి మీ సమస్య నా సమస్య గా పరిష్కరిస్తానని ఓటర్లకు నమ్మకం కలిగించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాధవనాయుడు, కన్వీనర్ యమ్. నరహరి, సింగిల్ విండో అధ్యక్షులు నీరుగంటి వీరాంజినేయులు, వాల్మీకి చంద్ర, మాజీ యంపిపి పాత్రపల్లి నరసింహులు,

డిగ్రీ నాలుగో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలను వెంటనే విడుదల చేయాలి

-- పీజీ కోర్సుల అడ్మిషన్ల గడువు పొడిగించాలి-నితిన్ రెడ్డి వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఎస్కేయూ పరిధిలో డిగ్రీ నాలుగో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థుల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని, ఎంబీఏ వంటి పీజీ కోర్సుల అడ్మిషన్ల గడువును పొడిగించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నితిన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్కేయూ వైస్ ఛాన్సలర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నితిన్ రెడ్డి మాట్లాడుతూ, డిగ్రీ నాలుగో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని, ఫలితాలు విడుదల కాకపోవడంతో ఎంబీఏ వంటి పీజీ కోర్సుల్లో ప్రవేశాలు పొందాలనుకునే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫలితాల జాప్యం కారణంగా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడటమే కాకుండా, ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాలుగో సెమిస్టర్ సప్లిమెంటరీ ఫలితాలను తక్షణమే విడుదల చేయాలని, ఎంబీఏ అడ్మిషన్ల గడువును పొడిగించాలని, సప్లిమెంటరీ ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగం నాయకులు హేమంత్ కుమార్, హరిప్రసాద్ రెడ్డి, ప్రదీప్ యాదవ్, నాని, ప్రదీప్, రాము, నరేంద్ర, హరీష్ ,నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు ముమ్మర ప్రచారం



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రొల్ల మండలంలో వైకాపా తరపున పోటీ చేస్తున్న జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మంత్రి హెచ్చి నర్సి గౌడ్ తనయుడు డాక్టర్ శివప్రసాద్ తెలిపారు. శనివారంబి మండల పరిధిలోని రోళ్ళ వన్ ఎంపీటీసీగా పోటీ చేస్తున్న లోకనాథ్ రెడ్డిని మెజారిటీతో గెలిపించాలన్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా వివిధ ఎంపీటీసీ పరిధిలో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కుంచిటి వక్కలుగా రాష్ట్ర కార్పోరేషన్ కన్వీనర్ రంగే గౌడ్, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు


పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసినతహసీల్దార్, ఎంపీడీవో



టి సుండుపల్లి అక్టోబర్ 31సీమ వార్త మండల పరిధిలోని నవంబర్ 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా దిన్నెల గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో రాధాకృష్ణ సందర్శించి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలతో పాటు ఓటర్లకు కల్పించాల్సిన సౌకర్యాలను తనిఖీ చేశారు. ఎన్నికల రోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అవినాష్ రెడ్డి డైరెక్షన్లో మరో విధ్వంసానికి కుట్ర

- టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి



పులివెందుల అక్టోబర్ 31 (సీమ వార్త): పులివెందుల పట్టణంలో ఆదివారం జరగనున్న ఎన్నికలలో అల్లర్లు సృష్టించే ప్రయత్నంలో భాగంగా ఎంపి అవినాష్ రెడ్డి మరో భారీ కుట్రకు తెరలేపారని టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓటమి భయంతోనే వైకాపా నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని ఆయన ఆరోపించారు. ?పులివెందుల మున్సిపాల్ కు ఎలాంటి సంబంధం లేని వైసీపీ గుండాలను, బయటి వ్యక్తులను వారి ఆడిటోరియంలో తీసుకువచ్చారని, వారిని వెంటనే పులివెందుల నుంచి బయటకు పంపించి అరెస్టు చేయాలని పోలీసు అధికారులను కోరుతున్నట్లు బీటెక్ రవి తెలిపారు. ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కుట్రలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే వారి సొంత మీడియా వాహనాలకు వారే నిప్పుపెట్టుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నారన్నారు. ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ మీద నెట్టేయాలని చూస్తున్నారని బీటెక్ రవి విమర్శించారు. వైసీపీ అరాచకాలను పులివెందుల ప్రజలు గమనించాలని, ఈసారి ప్రజాస్వామ్యయుతంగా మాకు కూడా ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు

రాయలసీమ డి ఐ జి కోయ ప్రవీణ్



పులివెందుల అక్టోబర్ 31 (సీమ వార్త): పులివెందుల పట్టణంలో ఆదివారం జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాయలసీమ డిఐజి ప్రవీణ్ తెలిపారు. పులివెందులలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి 950 మంది సిబ్బందిని నియమించామన్నారు. పట్టణ పరిధిలోకి వచ్చే మార్గం లో కూడా బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అలాగే కొత్తవారు అపరిచితులు రాకుండా గట్టి చర్యలు తీసుకున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు పులివెందుల విచ్చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. జగన్ విషయంలో కూడా పటిష్టమైన భద్రత సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. కావున ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో కలెక్టర్ జారీ చేసిన అక్రిడిటేషన్ కార్డులు కలిగిన జర్నలిస్టులను పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిధి వరకు అనుమతించాలని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పోలీసు సిబ్బందికి సూచించారు. కడప నగరంతో పాటు జిల్లాలో జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లలో భాగంగా ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు నిబంధనల మేరకు అనుమతి కల్పించాలని, యూట్యూబ్ ఛానళ్ల ప్రతినిధులు, పీడీఎఫ్ పేపర్ల రిపోర్టర్లు సరైన అనుమతి లేకుండా పోలింగ్ కేంద్రాల వద్దకు రావడానికి వీలులేదని స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

యాడికి వైసిపి 5 ఎంపీటీసీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

పఠాన్ రజియా ఆమె భర్త పఠాన్ ఫారూఖ్ ఆధ్వర్యంలో



యాడికి అక్టోబర్ 31 (సీమ వార్త) యాడికి మండల కేంద్రం మూడవరోజు ప్రచారంలో భాగంగా కోన రోడ్డు హాస్పిటల్ కాలనీ చౌడేశ్వరి కాలనీలలో ఇంటింటా తిరుగుతూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్కరూ గతంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసినటువంటి మంచి సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ పఠాన్ రజియాకి కేటాయించినటువంటి ఫ్యాన్ గుర్తుకు అమూల్యమైన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఈ ప్రచారంలో పామిశెట్టి జయరాముడు డ్రిప్పుల శంకర.సుబ్బరాయుడు పవన్ రమీజా అనిత వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూటమి జెడ్పిటిసి కసేట్టి శివమ్మ గెలుపు కోసం ఎన్పి కుంటలో విస్తృతప్రచారం.....



నంబులపూలకుంట:అక్టోబర్ 31 (సీమవార్త):నంబులపూలకుంట మండల జడ్పిటిసి కూటమిఅభ్యర్థి కసెట్టి శివమ్మ గెలుపు కోసం శనివారం నంబుల పూలకుంట గ్రామంలో ఇంటింటికి వెళ్లి తమకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కూటమి అభ్యర్థిగా తనను ప్రజలందరూ ఓట్లు వేసి గెలిపించినట్లయితే మండలాన్ని అభివృద్ధి చేస్తాం మని ఓటర్లకు వివరిస్తూ అంబేద్కర్ నగర్, ఇందిరా కాలనీలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. కూటమి జడ్పిటిసిఅభ్యర్థిగా తమకు కమలం గుర్తు కేటాయించడంతో ఓటర్లు జడ్పిటిసి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూటమిజడ్పిటిసి అభ్యర్థి ప్రచారంలో కూటమి నాయకులు కాసేటి రామ్మోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ షమీ ఉల్లా, వీరితోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా వైకాపా ఎంపిటిసి అభ్యర్థి అనిత కాంతరాజు విస్తృత ప్రచారం



అమరాపురం, అక్టోబర్ 31ప్రభాతవార్త మండలంలోని , హలుకూరు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ-1 వైకాపా అభ్యర్థి అనితకాంతరాజు గెలుపే లక్ష్యంగా ఇంటింటికి వెళ్లి శనివారం ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా నిర్వహించారు. ముఖ్యంగా తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచిన కనీసం గ్రామాల్లో త్రాగునీటి వసతి కూడా కల్పించలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నట్లు దీన్ని ప్రజలు గుర్తించి వైకాపా అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. హలుకూరు--1 ఎంపీటీసీ అభ్యర్థి అనిత కాంతరాజు మరియు స్థానిక వైకాపా నాయకులతో కలిసి గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వైకాపా అమరాపురం జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంత రాజుకు మరియు ఎంపిటిసి గా తనకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆమె ప్రజలను వేడుకున్నారు .రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలు గడిచినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కనీసం మౌలిక వసతులు కూడా గ్రామాల్లో కల్పించలేదని వారు ప్రజలకు వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. వైకాపా అభ్యర్థులను గెలిపించడానికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు. గ్రామ ప్రజలతో మమేకమవుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ ప్రచారాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారు.గ్రామంలో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమంలో వైకాపా నాయకులతో పాటు కార్యకర్తలు సమన్వయంతో పాల్గొని ప్రజలను కలుసుకున్నారు.

దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఏకతా దివస్ ప్రాముఖ్యతను ఉపాధ్యాయ సంఘాల గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి వివరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీఈడీ కళాశాల మాజీ ప్రిన్సిపల్ వేమ నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో సర్దార్ పటేల్ నిర్వహించిన ఖేడా, బార్డోలీ సత్యాగ్రహాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని తెలిపారు. ఆయన ఆశయాలు, ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని, దేశ ఐక్యత, సమగ్రత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యమ నాయకులు రిజ్వాన్, ఆపస్ సంఘ నాయకులు సుధాకర్, హిందీ పండిట్ సంఘ నాయకులు వారాది మధు, నేతాజీ సోషల్ క్లబ్ జిల్లా కన్వీనర్ భాస్కరరావు, విశ్రాంత ఉపాధ్యాయులు బాలిశెట్టి కిషోర్, ఉపాధ్యాయులు బాబా, పుల్లయ్య, విశ్రాంత ఎంఆర్ఓ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ద్వారా 81 మంది ఓటు

30న 45 మంది , 31న 36 మంది సిబ్బంది ఓటింగ్లో పాల్గొనడం



డి.హీరేహాల్, అక్టోబర్ 31 (సీమవార్త): ఎన్నికల విధుల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే ప్రక్రియలో భాగంగా డి.హీరేహాల్ మండలంలో రెండు రోజుల పాటు ఓటింగ్ నిర్వహించారు. అక్టోబర్ 30వ తేదీన 45 మంది, 31వ తేదీన 36 మంది ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. రెండు రోజుల్లో కలిపి మొత్తం 81 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసినట్లు రిటర్నింగ్ అధికారి రామచంద్రుడు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి దాసనాయక్ వెల్లడించారు.

పులివెందుల పురపీఠంపై పట్టు ఎవరిదో..

- నేడు ఓటరు తీర్పు

పులివెందుల అక్టోబర్ 31 (సీమ వార్త): పులివెందుల మున్సిపల్ ఎన్నికలపై ఉత్కంఠ అంతకంతకూ పెరుగుతోంది. ఆదివారం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అభ్యర్థుల భవితవ్యాన్ని నేడు ఓటరు తీర్పు ఇవ్వనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ వర్గాల దృష్టి పులివెందుల పురపీఠంపైనే కేంద్రీకృతమైంది. దశాబ్దాలుగా వైఎస్ కుటుంబానికి కంచుకోటగా పేరొందిన ఈ ప్రాంతంలో ఈసారి మున్సిపల్ చైర్‌పర్సన్ పీఠం ఎవరికి దక్కుతుందన్నది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. వైసీపీ అభ్యర్థి వైఎస్ ప్రమీల, టీడీపీ అభ్యర్థి తూగుట్ల గీతాకుమారి రెడ్డి మధ్య పోటీ రసవత్తరంగా సాగుతోంది. వారసత్వం ఒకవైపు.. సంక్షేమం మరోవైపు! పులివెందుల రాజకీయాల్లో వైఎస్ కుటుంబానికి సుదీర్ఘమైన ప్రస్థానం ఉంది. ఆ కుటుంబంతో ప్రజలకు ఉన్న అనుబంధం, గతంలో అందించిన సేవలు తమకు ఓట్ల రూపంలో అండగా నిలుస్తాయని వైసీపీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు తమ విజయానికి బాటలు వేస్తాయని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. దీంతో ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ పీఠం కోసమే కాకుండా.. పులివెందులలో రాజకీయ ఆధిపత్యాన్ని చాటుకునే పోరుగా మారుతున్నాయి. 20 వార్డులు కైవసం.. కూటమిలో కొత్త ఉత్సాహం!మొత్తం 40 వార్డులున్న పులివెందుల మున్సిపాలిటీలో ఇప్పటికే 20 వార్డులను కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. ఈ





పరిణామం కూటమి శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. అయితే చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకోవడంలో మిగిలిన రాజకీయ సమీకరణాలు, ఓటర్ల మద్దతు, నాయకత్వ వ్యూహాలు కీలక పాత్ర పోషించనున్నాయి. మరోవైపు వైఎస్ కుటుంబానికి ఉన్న రాజకీయ పునాది తమకు బలమవుతుందని వైసీపీ వర్గాలు భావిస్తున్నాయి. ఓటరు తీర్పుపైనే అందరి చూపు! పులివెందులలో దశాబ్దాల రాజకీయ ఆధిపత్యం కొనసాగుతుందా? లేక మారుతున్న రాజకీయ పరిస్థితులు కొత్త సమీకరణాలకు దారితీస్తాయా? వైఎస్ కుటుంబ వారసత్వానికి ఓటర్లు ప్రాధాన్యమిస్తారా? కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు మద్దతుగా నిలుస్తారా? అన్న ప్రశ్నలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మొత్తానికి పులివెందుల పురపీఠం కోసం సాగుతున్న ఈ పోరులో అభ్యర్థుల బలాబలాల కంటే ఓటరు ఆలోచన, స్థానిక సమస్యలు, రాజకీయ విశ్వసనీయత కీలకం కానున్నాయి. ఎవరి అంచనాలు నిజమవుతాయి? ఎవరి వ్యూహాలు ఫలిస్తాయి? పులివెందుల పురాదీశ్వరి పీఠంపై ఎవరు ఆసీనులవుతారు? అన్నది తేలాలంటే ఎన్నికల తుది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే.

మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం..

-ప్రశాంత పోలింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి

-సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలు

ఎన్నికల అధికారి డాక్టర్ చెరుకూరి శ్రీధర్

పులివెందుల అక్టోబర్ 31 (సీమ వార్త): వైఎస్సార్ కడప జిల్లాలో నవంబర్ 1వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని చెప్పారు. శనివారం కడప ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, పులివెందుల జేఎన్‌టీయూ క్యాంపస్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. అక్కడి సౌకర్యాలు సదుపాయాలపై పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు పలు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ సామగ్రి పంపిణీ ప్రక్రియ సజావుగా సాగుతోందని, పోలింగ్ ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో సాగేలా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. కడప నగరపాలక సంస్థతో పాటు జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో ఎన్నికలు జరగనున్నాయని, మిగిలిన చోట్ల ఏకగ్రీవం కావడంతో ఎన్నికలు నిర్వహించడం లేదని తెలిపారు. మొత్తం ఏడు పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేశామన్నారు. బద్వేలు, జమ్మలమడుగు, కడప, మైదుకూరు, పులివెందుల, రాజంపేట, ఎర్రగుంట్లలో ఏడు పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల నుంచే పోలింగ్ అధికారులకు, సహాయ పోలింగ్ అధికారులకు ఎన్నికల సామగ్రిని అందజేశారు. సామగ్రిని సరిచూసుకున్న అనంతరం ప్రత్యేక వాహనాల్లో పోలీసు భద్రత మధ్య



సంబంధిత పోలింగ్ కేంద్రాలకు పంపించారు. పోలింగ్ సిబ్బంది సాయంత్రం 5.30 నుంచి 6 గంటలలోపు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈ ఏడు కేంద్రాలనే ఎన్నికల సామగ్రి స్వీకరణ కేంద్రాలు, భద్రపరిచే గదులు, ఓట్ల లెక్కింపు కేంద్రాలుగా కూడా సిద్ధం చేశారు. పోలింగ్ సిబ్బందికి తాగునీరు, భోజనం, కూర్చునే సదుపాయం, మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు కల్పించారు. అక్టోబర్ 30న మూడో విడత యాదృచ్ఛిక కేటాయింపు ప్రక్రియ పూర్తి చేశారు. పోలింగ్ కేంద్రాల వారీగా సామగ్రిని సిద్ధం చేసి, తనిఖీ చేసిన తర్వాత సంబంధిత అధికారులకు రసీదుతో అందజేశారు. జిల్లాలో మొత్తం 560 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 4,39,035 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఎన్నికల కోసం 6,20,650 బ్యాలెట్ పత్రాలు, 1,613 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశామని, ఇందులో 10 శాతం అదనపు నిల్వ కూడా ఉందన్నారు. ప్రధాన అవసరానికి 5,63,981 బ్యాలెట్ పత్రాలు ఉండగా, అదనంగా 56,398 పత్రాలను సిద్ధంగా ఉంచారన్నారు. అలాగే 1,464 బ్యాలెట్ బాక్సులను అవసరానికి అదనంగా 149 బాక్సులను అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి నాలుగు చొప్పున ఓటర్ల జాబితా ప్రతులు, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలతో పాటు ఎన్నికలకు అవసరమైన పత్రాలు, కవర్లు, బాణం గుర్తు రబ్బరు ముద్రలు, చెరగని సిరా తదితర సామగ్రిని అందజేసినట్లు తెలిపారు.గత నామినేషన్ల సమయంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని కడప, పులివెందుల, జమ్మలమడుగు ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను కూడా సిద్ధంగా ఉంచామన్నారు సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించడంతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులను నిశితంగా గమనించేందుకు 208 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామన్నారు. పోలింగ్ సిబ్బంది, ఎన్నికల సామగ్రి తరలింపునకు 62 మార్గాలను ఖరారు చేసి 169 వాహనాలను ఏర్పాటు చేశామని, వీటిలో 67 ఆర్టీసీ బస్సులు, 92 చిన్న బస్సులు, 10 టూఫాన్ వాహనాలు ఉన్నాయి. ప్రతి మార్గానికి ప్రత్యేక అధికారులను నియమించి ప్రయాణాన్ని పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామన్నారు. బ్యాలెట్ పెట్టెలు, ఎన్నికల సామగ్రిని పోలీసు భద్రత మధ్య ప్రత్యేక వాహనాల్లో తరలించారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులకు ఈ వాహనాల్లో ప్రయాణించేందుకు అనుమతి లేదు. ఎన్నికల విధులకు కేటాయించిన వాహనాలను ఇతర అవసరాలకు వినియోగించకుండా చర్యలు చేపట్టామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.

రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై కిరాతక దాడి చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఏఐఎస్బీ కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ కుమార్

పులివెందుల అక్టోబర్ 31 (సీమ వార్త): అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిపై ఓ వ్యక్తి చెట్లు నరికే యంత్రంతో దాడికి పాల్పడిన ఘటనను ఆల్ ఇండియా స్టూడెంట్ పవర్ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటనకు నిరసనగా పులివెందుల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద కడప జిల్లా అధ్యక్షులు సిదిగే దినేష్ కుమార్ నిరసన కార్యక్రమం నిర్వహించి, విద్యార్థినిపై దాడికి పాల్పడిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిదిగే దినేష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యను అభ్యసించే పాఠశాలల్లోనే వారికి రక్షణ లేకుండా పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతులు జరుగుతున్న సమయంలో ఒక వ్యక్తి చెట్లు నరికే యంత్రంతో పాఠశాలలోకి ప్రవేశించి విద్యార్థినుల మధ్య భయాందోళనలు సృష్టిస్తూ పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడటం అమానుషమని అన్నారు. ఈ దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దాడికి పాల్పడటం అత్యంత





బాధాకరమని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు, విద్యార్థినులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళా, విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమ పిల్లలను పాఠశాలలకు పంపిస్తుంటే, అక్కడే ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం పాఠశాలల భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి! విద్యార్థినిపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి, సమగ్ర విచారణ చేపట్టి చట్టప్రకారం కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థినులకు మెరుగైన వైద్య సహాయం, మానసిక ధైర్యం కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, పాఠశాలల్లోకి అనుమతి లేని వ్యక్తులు ప్రవేశించకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విద్యాశాఖ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులపై దాడులు జరిగితే ూxస్రా చూస్తూ ఊరుకోదని, విద్యార్థుల హక్కులు, భద్రత, న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తుందని సిదిగే దినేష్ కుమార్ స్పష్టం చేశారు. బాధిత విద్యార్థినికి న్యాయం జరిగే వరకు విద్యార్థి సంఘాలుగా తమ నిరసన గళాన్ని వినిపిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

గోవిందవాడలో ఎంపీటీసీ అభ్యర్థి పి సోమనాథ్ గౌడ్ ఇంటింటి ప్రచారం

గ్రామ సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా: పి సోమనాథ్ గౌడ్



బొమ్మనహాల్ , అక్టోబర్ 31: (సీమ వార్త) బొమ్మనహాల్ మండలంలోని గోవిందవాడ గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి పి సోమనాథ్ గౌడ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పి. సోమనాథ్ గౌడ్ మాట్లాడుతూ తాను ఈ ఈ గ్రామానికి చెందిన వ్యక్తినని గ్రామ ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో ఎంపీటీసీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని తెలిపారు గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. గ్రామ అభివృద్ధి భాగంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల సిసి రోడ్లు నిర్మాణం వీధిలైట్లు ఏర్పాట్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని వివరించారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

గొందిపల్లిలో కోలాహలంగా యశోద కేశవయ్య ప్రచారం

గెలుపే లక్ష్యంగా కృషి చేద్దామని పిలుపు



పెనుకొండ అక్టోబర్ 31సీమవార్త. మండలం లోని దుద్దెబండ పంచాయతీ గొందిపల్లిలో శనివారం పెనుకొండ మండల టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి యశోద కేశవయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అత్యంత కోలాహలంగా సాగిన ప్రచార కార్యక్రమంలో యశోద కేశవయ్యకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. గ్రామంలో అడుగుపెట్టిన నేతలకు ప్రజలు, మహిళలు హారతులతో, బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యశోద కేశవయ్య మాట్లాడుతూ అభివృద్ధిని చూసి టీడీపికి ఓటు వేయాలన్నారు. రెండున్నర సంవత్సరాలుగా మంత్రి సవిత 750 కోట్లతో నియోజక వర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. త్రాగు నీటి సమస్యను పరిష్కరించిందని ఓటర్లకు వివరించారు. గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా పనిచేసి,భారీ మెజారిటీతో విజయం సాధించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమం, ప్రాంతీయ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల మద్దతు ఎల్లప్పుడూ మనకే ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు, అభిమానులు పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు.

ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టిన టిడిపి నాయకులు

మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం దేవరహట్టి గ్రామపంచాయతీలో హెచ్ ఆర్ హట్టి గ్రామంలో శనివారం ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ కార్యక్రమంలో కూటమి పార్టీ కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినారు. దేవర హట్టి పంచాయితీ ప్రజలకు పెద్దలకు మహిళలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగిందని క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు తెలిపారు.

ముడుంపాడులో కూటమి అభ్యర్థుల ప్రచారానికి అపూర్వ స్పందన

ఇంటింటా ప్రచారం.. అభ్యర్థులకు ప్రజల ఆత్మీయ స్వాగతం



టి. సుండుపల్లి అక్టోబర్ 31సీమ వార్త సుండుపల్లి మండలంలోని ముడుంపాడు గ్రామ పరిధిలో కూటమి అభ్యర్థుల ఎన్నికల ప్రచారానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. శనివారం చప్పిడి సోదరుల ఆధ్వర్యంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కురవపల్లి, పెద్దపల్లి, తొగురుపల్లి హరిజనవాడ, కందులవాండ్లపల్లి, ముడుంపాడు కస్పా, తిమ్మారెడ్డిగారిపల్లి హరిజనవాడలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. సుండుపల్లి జడ్పీటీసీ కూటమి అభ్యర్థి బుక్కే మంగెనాయక్, ముడుంపాడు ఎంపీటీసీ అభ్యర్థి బుక్కే సురేష్ నాయక్ విజయానికి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ప్రజలు నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్నారై యువ నాయకులు, సుగవాసి యువసేన అధ్యక్షుడు కంచన రెడ్డిశేఖర్, చెన్నంశెట్టి చిన్న సిద్ధయ్య, పసుపులేటి కృష్ణయ్య, శ్రీనివాసులు, సుబ్బయ్య, జనసేన సీనియర్ నాయకులు మచ్చా లక్ష్మీనారాయణ, ఫయాజ్, మున్నా, అశోక్, ధనశేఖర్, షేక్ బారేషా, శ్రీనివాసరాజు, రంగా రెడ్డి, మందా సంజీవ, గుణవర్ధన్, చలపతి, రామస్వామి, సిద్ధులు, రెడ్డయ్య, శ్రీనాథ్, ఈశ్వరయ్య, షేక్ దర్బార్ భాషా, హనుమాన్ నాయక్, బాబు నాయక్, కలిశెట్టి రామస్వామి, నాగయ్య, అశోక్ నాయక్, షేక్ ఖాదర్ వల్లీ, గౌస్, అన్నా నాయక్, కంచన సభాపతి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేర్లోపల్లిలో ఇంటింటి ప్రచారంతో హోరెత్తించిన కూటమి నాయకులు

...జెడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులకు మద్దతుగా గ్రామంలో విస్తృత పర్యటన



డి.హీరేహాల్, అక్టోబర్ 31 (సీమవార్త): డి.హీరేహాల్ మండలంలోని చేర్లోపల్లి గ్రామంలో కూటమి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి జెడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామి, ఎంపీటీసీ అభ్యర్థి సరోజమ్మ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకుడు కాదలూరు మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ తాలారి గంగాధర్ అభ్యర్థులతో కలిసి గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలిశారు. గ్రామస్తులతో నేరుగా మాట్లాడి ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు తమ మద్దతు ఇవ్వాలని కోరారు. జెడ్పీటీసీ అభ్యర్థి బోయ వన్నూరస్వామికి కమలం గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థి సరోజమ్మకు సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇద్దరు అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ స్థానిక సమస్యలు, గ్రామాభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజల ఆదరణ, కార్యకర్తల సహకారంతో కూటమి అభ్యర్థులు విజయాన్ని సాధిస్తారనే ధీమాను వ్యక్తం చేశారు. ప్రచార సమయంలో గ్రామస్తులను కలుస్తూ కూటమి నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు గంగాధర్, భీమలింగ, గుడ్డం బసవరాజు, హేమారెడ్డి, అంగడి రాజశేఖర్, మల్లికార్జున, మాజీ సర్పంచ్ పరమేష్, కారుమంచి రాజశేఖర్, బొజ్జప్ప, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మల్లికార్జున, శ్రీనివాసులరెడ్డి, దొడగట్ట రామాంజనేయులు, గొల్ల సురేష్‌తో పాటు చేర్లోపల్లి గ్రామ టీడీపీ నాయకులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ ఇంటింటి ప్రచారం



ఓబులదేవరచెరువు (నవంబర్1)సీమవార్త: జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థి సాతర్ల మంజునాథ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని గాజుగుంటపల్లి తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి జడ్పిటిసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశానని గ్యాస్ స్టవ్ గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రధాన పార్టీలు సామాన్య ప్రజలకు న్యాయం చేయడం లేదని అన్నారు.జడ్పిటిసి గా తనను గెలిపిస్తే ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలతో పోరాడి వారికి అవసరమైన సౌకర్యాలు అందించే కృషి చేస్తానన్నారు. అలాగే బడుగు బలహీన వర్గాల వారికి ప్రస్తుత ప్రభుత్వాలు సరైన న్యాయం చేయడం లేదన్నారు. ప్రజా న్యాయం కోసం పోరాడి సమాజ సేవ చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు స్వతంత్ర అభ్యర్థికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు.

టిడిపి సూపర్ సిక్స్ కాదు కదా సూపర్ ఫోర్ కూడ కొట్టలేకపోయింది

రాష్ట్ర అభివృద్ధి జగన్ తోనే సాధ్యం

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే ఎంపిటిసి, జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించండి



ఓబులదేవరచెరువు (నవంబర్1)సీమవార్త: గత సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు చేర్చి ప్రస్తుతం సూపర్ ఫోర్ కూడా కొట్టలేక ప్రజలను మోసం చేస్తోందని జెడ్పిటిసి,ఎంపీటీసీ అభ్యర్థులు రాజు నాయుడు,కుర్లి దామోదర్ రెడ్డి విమర్శించారు. మండల కేంద్రమైన ఓడి చెరువులో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శనివారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వీధుల్లో ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే వైసిపి అభ్యర్థులను గెలిపించాలని విన్నవించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే ప్రజా సంక్షేమం పథకాలు మరింత ప్రజలకు దక్కుతాయన్నారు. రాష్ట్ర అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పుకుంటున్న టిడిపి సంక్షేమం,అభివృద్ధి అమలు చేసింది శూన్యమన్నారు. భవిష్యత్తులో జగనన్న పాలన వస్తే ప్రజలు సుభిక్షంగా జీవిస్తారని ఓటర్లకు గుర్తు చేశారు. ప్రచారంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తుల కోసం అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక తులాభారం సేవ



ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): ప్రొద్దుటూరు పట్టణంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో భక్తుల కోసం నూతనంగా తులాభారం సేవను ఏర్పాటు చేశారు. నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 9.15 గంటలకు ఈ సేవ ప్రారంభం కానుందని దేవస్థానం అధ్యక్షుడు కొవ్వూరు రమేష్ రెడ్డి తెలిపారు. తులాభారం సేవలో భక్తులు బియ్యం, నాణేలు, పంచదార, బెల్లం, నెయ్యి, శనగలు, బొబ్బర్లు తదితర వస్తువులను స్వామివారికి సమర్పించవచ్చని పేర్కొన్నారు. బియ్యం సమర్పిస్తే ధనధాన్య, వ్యాపార అభివృద్ధి, నాణేలు సమర్పిస్తే అప్పుల బాధల నుంచి విముక్తి, పంచదారతో ఆనందకరమైన జీవనం, బెల్లంతో అనారోగ్య సమస్యల నివారణ, నెయ్యితో దోష నివారణ, శనగలు, బొబ్బర్లతో విద్యాభివృద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసమని వివరించారు. ఈ సేవ నిర్వహించేందుకు ప్రత్యేకంగా వారం, తిథి, నక్షత్రం చూడాల్సిన అవసరం లేదని, భక్తులు తమకు అనుకూలమైన ఏ రోజైనా తులాభారం సమర్పించవచ్చని కొవ్వూరు రమేష్ రెడ్డి తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన నిర్లక్ష్యం.. ఇంజనీర్ సరెండర్

ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): విధి నిర్వహణలో నిర్లక్ష్యం, పట్టణ అభివృద్ధి పనుల పర్యవేక్షణలో అలసత్వం ప్రదర్శించారనే ఆరోపణలతో ప్రొద్దుటూరు మున్సిపల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసులును పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్‌చీఫ్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు సమాచారం. పట్టణంలో రహదారులు, డ్రైనేజీలు, పార్కులు, సుందరీకరణ పనుల అమలులో ఇంజనీరింగ్ విభాగం కీలక పాత్ర పోషించాల్సి ఉండగా, సంబంధిత అధికారి విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం, కడపలో ఉంటూ బాధ్యతలకు దూరంగా ఉంటున్నారనే విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ వ్యవహారంపై పురపాలక సంఘం ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా కూడా వివరణ కోరాలని ఆదేశించినట్లు తెలిసింది. ఈ నెల 5న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రొద్దుటూరు పర్యటన సందర్భంగా పార్కింగ్ స్థలాల చదును విషయంలోనూ ఇంజనీరింగ్ విభాగం నుంచి సహకారం అందలేదనే ఆరోపణలు హాజరుకాకపోవడంపై ఉన్నతాధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. పలుమార్లు హెచ్చరించినప్పటికీ పనితీరులో మార్పు లేకపోవడంతో సరెండర్ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి సైతం ఈ వ్యవహారంపై పట్టణాభివృద్ధి శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తూ లేఖ రాసినట్లు సమాచారం. కాగా, ఆయన స్థానంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. రాజేష్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది.

సింగిల్ విండో అధ్యక్షుడు మృతి



టి సుండుపల్లి అక్టోబర్ 31సీమ వార్త తిమ్మసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడు రామనాథరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. శనివారం హైదరాబాదులో మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రామనాథరెడ్డి (74) ప్రస్తుతం తిమ్మసముద్రం సింగిల్ విండో అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గతంలో తిమ్మసముద్రం సర్పంచ్ గా బాధ్యతలు నిర్వహించారు. సోమవారం ఆయన స్వగ్రామం తిమ్మసముద్రం బురుజు రెడ్డి వారి పల్లెలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు సుండుపల్లె బాల బాలికలు

సాఫ్ట్ బాల్ జిల్లా జట్టుకు తొమ్మిది మంది

బేస్ బాల్ జట్టుకు ఏడు మంది ఎంపిక

సెలెక్టర్ల, ఉపాధ్యాయుల అభినందనలు



టి సుండుపల్లె అక్టోబర్ 31సీమ వార్త స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న సాఫ్ట్ బాల్, బేస్ బాల్ అండర్ 14,అండర్ 17విభాగాలలో బాలురు,బాలికల జిల్లా జట్లకు సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పది మంది ఎంపికయ్యారు. రెండు రోజుల క్రితం(శుక్రవారం)పులివెందుల లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (స్త్రీం బడి)ప్రాంగణంలో జిల్లా స్థాయి పోటీలు, రాష్ట్ర స్థాయి పోటీతో పాటు జిల్లా జట్ల ఎంపిక కోసం నిర్వహించిన సాఫ్ట్ బాల్, బేస్ బాల్ క్రీడలలో సుండుపల్లె ఉన్నత పాఠశాల (పి ఎం శ్రీ)కు చెందిన విద్యార్థులు తమ ప్రతిభ చాటుకుని ఎస్ జి ఎఫ్ సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించారు. సాఫ్ట్ బాల్, బేస్ బాల్ రెండింటికి అండర్ 17 బాలికల జిల్లా జట్టు కు వర్షిత,సాఫ్ట్ బాల్ అండర్ 14బాలికల విభాగంలో ఉమ శ్రీ, లక్ష్మి, ప్రియ, సమీహ, షర్మిల, బేస్ బాల్ విభాగంలోను ఉమ శ్రీ, సమీహ, షర్మిల లు స్థానాలు దక్కించుకున్నారు. సాఫ్ట్ బాల్ అండర్ 17విభాగంలో ప్రదీప్, బేస్ బాల్ జట్టులో ప్రదీప్ తో పాటు హరి బాబు లకు చోటు దక్కింది. సాఫ్ట్ బాల్ అండర్ 14 సాఫ్ట్ బాల్ జిల్లా జట్టుకు లోకేష్, అభి, అండర్ 14బేస్ బాల్ జట్టుకు కూడా లోకేష్ ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాధారాణి తెలిపారు. సెలెక్టర్ల, ఉపాధ్యాయుల అభినందనలు సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జిల్లా జట్లకు ఎంపికయిన సుండుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులను ఎస్ జి ఎఫ్ ఐ సెలెక్టర్లు ప్రత్యేకంగా అభినందిస్తూ విద్యార్థులకిస్తున్న శిక్షణ చాలా మెరుగైశేదని పి డి రాధారాణి కి సూచించినట్లు ఆమె తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఒకే సారి అండర్ 14,17విభాగాలకు సాఫ్ట్ బాల్, బేస్ బాల్ జిల్లా జట్లలో రెండింటి కి బాలికలు, బాలురు ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొంటూ రాష్ట్ర స్థాయిలో బాగా ఆడి జాతీయ స్థాయి కి ఎంపిక కావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు షాకీరా బేగం, ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు.

తాలూకా కన్నడ రాజ్యోత్సవ పురస్కారానికి రిపోర్టర్ శ్రీనివాసులు. ఎ. ఎంపిక.



పావగడ అక్టోబర్ 31 సీమ వార్త. పావగడ:: ప్రతి ఏటా నవంబర్ 1న కన్నడ రాజ్యోత్సవం సందర్భంగా తాలూకా యంత్రాంగం వివిధ రంగాల్లో సేవలందించిన ప్రముఖులకు కన్నడ రాజోత్సవ తాలూకా స్థాయి పురస్కారం అందజేస్తుంది. 026వ సంవత్సరానికి గాను పత్రికా రంగంలో, సీమ వార్త, ప్రజా కహళె, సప్త స్వర పత్రికల తాలూకా విలేకరి ఎ.శ్రీనివాసులుకు ఈ పురస్కారం లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండ తాలూకా రొద్దం మండలం చెరుకూరు గ్రామానికి చెందిన ఓదప్పగారి అంజినప్ప, గంగరత్నమ్మ దంపతుల కుమారుడైన శ్రీనివాసులు కర్ణాటకలో ఉన్నత విద్య అభ్యసించి ఉపాధ్యాయుడిగా, పాత్రికేయుడిగా సేవలందిస్తున్నారు. ఆయన ఎంపిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

సిడిపిఓ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పోషకాహార పంపిణీపై కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలు అందించాలని స్పష్టం

రికార్డుల నిర్వహణ, బయోమెట్రిక్ హాజరును క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్

ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త : ధర్మవరం పట్టణంలోని శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సిడిపిఓ) కార్యాలయాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్, వివిధ రికార్డులను, ఉద్యోగుల హాజరు రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది విధులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పోషకాహార కార్యక్రమాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పోషకాహార సరుకులు నాణ్యతతో, నిర్దేశిత పరిమాణంలో క్రమం తప్పకుండా పంపిణీ చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఎప్పటికప్పుడు బరువు, ఎత్తు కొలతలు తీసి తీవ్ర లోపపోషణ ఉన్న పిల్లలను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. అంగన్‌వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు సరిగ్గా ఉండేలా చూసుకోవాలని, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. సిడిపిఓ, సూపర్ వైజర్లు తరచుగా క్షేత్రస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం సిడిపిఓ, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మీఇంటి బిడ్డ గా అదరించండి..... మీరుణం తీర్చుకుంటా.

:-వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సువర్ణ సూర్యప్రకాష్ రెడ్డి.



పెనుకొండ అక్టోబర్ 30సీమవార్త. మీ ఇంటి బిడ్డ గా ఆదరించండి. మీ రుణం తీర్చుకుంటామని వైఎస్సార్ జడ్పీటీసీ అభ్యర్థి సల్లా సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శెట్టిపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన పథకాలే ప్రజలకు స్ఫూర్తి అన్నారు. ఆ పథకాలు కాపీ కొట్టి ప్రస్తుతం చంద్రబాబు నాయుడు పేర్లు మార్చి ఇస్తున్నాడన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయం అన్నారు. వైఎస్సార్ ప్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

వేపరాలలో టీడీపీ ఎంపీటీసీ అభ్యర్థి సంధ్యారాణి ఇంటింటా ప్రచారం.....



గాండ్లపెంట అక్టోబర్ 31 సీమవార్త..... మండల పరిధిలోని వేపరాల గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి సంధ్యారాణి ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. రానున్న ఎంపీటీసీ ఎన్నికలను పురస్కరించుకుని గ్రామంలోని ప్రతి వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ తమకు మద్దతు తెలిపి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. గ్రామస్తులతో మమేకమవుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో సమావేశమవుతున్నారు. గ్రామాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలు, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై వివరిస్తూ ఓటర్ల మద్దతును కోరుతున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామని ఎంపీటీసీ అభ్యర్థి సంధ్యారాణి తెలియజేశారు. ప్రజల ఆదరాభిమానాలతో ఎన్నికల్లో విజయం సాధించి గ్రామ అభివృద్ధికి కృషి చేసే అవకాశం కల్పించాలని ఆమె ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొంటూ అభ్యర్థికి మద్దతుగా ప్రజలను కలుస్తున్నారు.ఈ ప్రచార కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ రామాజులరెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, చిన్నోడు, గజ్జల శ్వేతారెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ బాబాజాన్, ఆంజనేయులు, కృష్ణ, జనసేన నాయకులు శ్రీరాములు, గంగరత్నమ్మ, రామకృష్ణ, కృష్ణతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త నియోజకవర్గం పరిధిలోని రొల్ల మండలంలో శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఎంపీటీసీ అభ్యర్థులు జడ్పిటిసి శ్రావణిని మెజార్టీతో గెలిపించాలని టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం చేపట్టారు. మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, టిడిపి నాయకులు మండల వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీలుగా పోటీ చేస్తున్న శ్రీరంగప్ప, మహేష్, నాగేంద్ర, రామచంద్రప్ప, చైత్ర సీనప్ప, శిల్పా కృష్ణమూర్తి, శ్రీనివాసరెడ్డి, బ్యాడిగెర మూర్తి, శంకరప్ప ఎంపిటిసి అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా రొల్ల మండలం మళ్ళిన మడుగు గ్రామంలో మాజీ సర్పంచ్ చిక్కన్న, డీలర్ రమేష్ తదితరులు ఇంటింటికి ప్రచారం చేపట్టి ఎంపిటిసి అభ్యర్థి శ్రీ రంగప్ప, జడ్పిటిసి అభ్యర్థి శ్రావణి లను మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.

మోపురు గుండు గ్రామంలో జోరుగా ఎన్నికల ప్రచారం



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త స్థానిక సంస్థల ఎన్నికల కార్యక్రమంలో భాగంగా జనసేన టిడిపి-- ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థి కే ఎన్ పల్లి సురేష్ తల్లి అయిన లక్ష్మి దేవమ్మ , గుడిబండ ఎంపీటీసీ-2 అభ్యర్థి జ్యోతి వెంకటరమణకు ప్రజల మద్దతు తెలపడం జరిగింది. నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం మోపురు గుండు గ్రామంలో జనసేన టిడిపి--ఎన్డీఏ కూటమి జడ్పిటిసి అభ్యర్థి కే ఎన్ పల్లి సురేష్ తల్లి లక్ష్మి దేవమ్మ ఎంపీటీసీ-2 అభ్యర్థి జ్యోతి వెంకటరమణ ఎన్నికల ప్రచారం శనివారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు, కార్యకర్తలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనాథ్, సినీ టీడీపీ నాయకుడు జయరాం నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

కేతగాని చెరువు లో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి ముమ్మర ప్రచారం

సోమందేపల్లి అక్టోబర్ 31 సీమ వార్త వైసిపి ఎంపిటిసి అభ్యర్థి గౌతమి శనివారం కేతగాని చెరువు లో ముమ్మర ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. వైసీపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ కాదు కదా సూపర్ ఫోర్ కూడా కొట్టలేకపోయింది. సార్వత్రిక ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు చేర్చి ప్రస్తుతం సూపర్ ఫోర్ కూడా కొట్టలేక ప్రజలను మోసం చేస్తోందన్నారు. ఈ ప్రచారంలోశ్రీరామ రెడ్డి, నరసింహ శ్రీరాములు చంద్రశేఖర్ హనుమప్ప వెంకట రాముడు నరేష్ హరీష్ చంద్రశేఖర్ అంజి మురళి మంజు రామంజి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధులకు యంత్రాంగం సన్నద్ధం.. పోలింగ్ కేంద్రాలకు సామగ్రి తరలింపు

560 కేంద్రాల్లో ఓటింగ్‌కు ఏర్పాట్లు.. భద్రత, పర్యవేక్షణకు ప్రత్యేక చర్యలు



కడప, అక్టోబర్ 31, (సీమవార్త): వైఎస్సార్ కడప జిల్లాలో నవంబర్ 1న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఎన్నికల యంత్రాంగం సమగ్ర ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. శనివారం కడప ఆర్ట్స్ కళాశాల, పులివెందుల జేఎన్టీయూ ప్రాంగణాల్లో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలోని ఏడు కేంద్రాల ద్వారా పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ పెట్టెలు, ఇతర ఎన్నికల సామగ్రిని పంపిణీ చేసి ప్రత్యేక వాహనాల్లో పోలింగ్ కేంద్రాలకు తరలించారు. జిల్లాలో 560 పోలింగ్ కేంద్రాల్లో 4,39,035 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. ఇందుకోసం 6,20,650 బ్యాలెట్ పత్రాలు, 1,613 బ్యాలెట్ పెట్టెలను సిద్ధం చేశామన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయడంతో పాటు 208 మంది సూక్ష్మ పరిశీలకులను నియమించామని, వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా పోలింగ్‌ను పర్యవేక్షిస్తామని వివరించారు. ఎన్నికల సిబ్బంది, సామగ్రి తరలింపునకు 62 మార్గాల్లో 169 వాహనాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రతి మార్గానికి ప్రత్యేక అధికారులను నియమించి రవాణాను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ఓటర్లు ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని కలెక్టర్ కోరారు.

రెండు రోజుల్లో 87 మంది ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

రెండో రోజు 76 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగం

బొమ్మనహాళ్, అక్టోబర్ 31 (సీమవార్త):బొమ్మనహాళ్ మండల పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు కేటాయించిన ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి. గోపాల్ నాయక్, సహాయ ఎన్నికల అధికారి విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గౌరీ శంకర్ పర్యవేక్షించారు. ఎన్నికల విధులకు నియమితులైన ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మొదటి రోజు 11 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయగా, రెండో రోజు 76 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో రెండు రోజుల్లో మొత్తం 87 మంది ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు.ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండాలనే ఉద్దేశంతో పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించినట్లు అధికారులు తెలిపారు.

కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాలను చూసి ఓటెయ్యండి





మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త కూటమి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పథకాలను చూసి తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి కేఎన్ పల్లి సురేష్ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలంలోని వివిధ గ్రామాలలో జడ్పిటిసి లక్ష్మీదేవమ్మ, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రతి గ్రామంలోనూ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో రెట్టింపు ఉత్సాహంతో నాయకులు కార్యకర్తలు తరలిరావడంతో తమ గెలుపు నల్లేరు మీద నడకేనని నాయకులు కార్యకర్తలు, ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వ హయాంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని మరింత అభివృద్ధి జరగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది. ప్రతి గ్రామంలోనూ టిడిపి నాయకులకు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టడం జరిగింది.

పసుప సైనికుల మధ్య ప్రచార రథం పై జడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థుల ప్రచారం



అమరాపురం అక్టోబర్31 ప్రభాతవార్త అమరాపురం మండల పరిధిలో హలుకూరు, ఆలదపల్లి పంచాయతీలలో కూటమి జెడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్ప,హలుకూరు 1 ఎంపీటీసీ అభ్యర్థి ప్రభావతీ శ్రీనివాస్, హలుకూరు 2 ఎంపీటీసీ అభ్యర్థి ఆనంద్ కుమార్,అలదపల్లి ఎంపీటీసీ అభ్యర్థి రామకృష్ణల సమక్షంలో శనివారం ప్రచార రథం పై విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఎన్నికల ప్రచారం అత్యంత ఉత్సాహంగా పసుపు సైనికుల కేరింతల మధ్య సాగింది. ఈ కార్యక్రమంలో మండల సింగల్ విండో అధ్యక్షుడు గణేష్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి మండల క్లస్టర్ కో కన్వీనర్ మంజు తారక్, మాజీ జెడ్పిటిసి పిఆర్ మూర్తి మాజీ సర్పంచ్ పాండురంగప్ప, చంద్రప్ప, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామాల్లోని త్రాగునీటి వసతితో పాటు రైతుల చెరువులకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.కూటమి కుటుంబ సభ్యులు మరియు పసుపు సైనికులు అత్యధిక సంఖ్యలో భారీగా తరలివచ్చి ఎన్నికల శంఖారావం పూరించారు. గ్రామాల్లో కూటమి నాయకులు మరియు అభ్యర్థి శివరుద్రప్పకి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ప్రచార సాగిన ప్రతిచోటా జనసందోహం వెల్లువెత్తడంతో ఆ ప్రాంతాలన్నీ పసుపుమయంగా మారాయి. కూటమి విజయం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ చెన్న బసప్ప, వివేక్ ,శాంతవీరప్ప, మాజీ డీలర్ రామన్న, గురుదేవప్ప, ఈశ్వరప్ప, మాజీ ఎంపిటిసి శివకుమార్ సుబ్బారావు, తెలుగు యువత మండల అధ్యక్షుడు నాగరాజు, డీలర్ హిమంత రాజు, జయరామప్ప శివరామప్ప, మంజునాథ్, చంద్రశేఖర్, రఘు,2పంచాయతీల పరిధిలోని కూటమి పార్టీల స్థానిక నాయకులు, మరియు వందలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



కడప అక్టోబర్ 31, (సీమవార్త): జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఐజీ కోయ ప్రవీణ్ తెలిపారు. శనివారం కడప ఆర్ట్స్ కళాశాలలో ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను ఆయన పరిశీలించి, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. కడప నగరంలో 361 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, వాటిలో 16 అత్యంత సమస్యాత్మక, 42 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్లు తెలిపారు. నగరంలో వెయ్యి మందికి పైగా పోలీసులతో భద్రత కల్పించడంతో పాటు, పులివెందుల సహా జిల్లా వ్యాప్తంగా మొత్తం 3 వేల మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు వెల్లడించారు. పులివెందులలో వైఎస్ జగన్ ఓటు హక్కు వినియోగించుకునేందుకు అనుమతి ఇచ్చామని, ఓటు వేసిన వెంటనే ఆయన ఇంటికి వెళ్లాలని సూచించినట్లు డీఐజీ పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించినా, అల్లర్లకు పాల్పడినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఓటు హక్కు వినియోగంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



కడప, అక్టోబర్ 31 (సీమవార్త): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హులైన ప్రతి ఓటరు తమ బాధ్యతను గుర్తించి ఓటు వేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా నవంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాలో పేరున్న ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదానిని వెంట తీసుకెళ్లి ఓటు వేయవచ్చని పేర్కొన్నారు. ఓటింగ్ సందర్భంగా ప్రతి ఓటరుకు రెండు బ్యాలెట్ పత్రాలు అందజేస్తారని, మేయర్ అభ్యర్థికి గులాబీ రంగు బ్యాలెట్ పత్రం, కార్పొరేటర్ అభ్యర్థికి తెలుపు రంగు బ్యాలెట్ పత్రం ఉంటాయని వివరించారు. ఓటు వేసిన అనంతరం రెండు బ్యాలెట్ పత్రాలను ఒకే బ్యాలెట్ పెట్టెలో వేయాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ నిర్ణయం ప్రకారం ఓటు వేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఓటు వేసేందుకు ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, పాస్‌పోర్టు, తపాలా కార్యాలయ పొదుపు ఖాతా పుస్తకం, ఉపాధి హామీ గుర్తింపు కార్డు, ఆరోగ్య బీమా కార్డు, పెన్షన్ పత్రం, ఉద్యోగ గుర్తింపు కార్డు, జాతీయ జనాభా పట్టిక స్మార్ట్ కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగుల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకదానిని తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు.

ఇంటింటికి స్పీడ్ పెంచిన పంకా

-- జగన్ చేసిన అభివృద్ధి సంక్షేమం గుర్తించండి



సోమందేపల్లి అక్టోబర్ 31 సీమ వార్త సాయంకాలం సోమందేపల్లి గ్రామంలోని ఇందిరా నగర్ గీతా నగర్ నక్కలగుట్టలలో శనివారం వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థి లక్ష్మీదేవి కృష్ణారెడ్డి విస్తృత ప్రచారం చేశారు. జడ్పీటీసీ అభ్యర్థి రామక్క, ఎంపీపీ అభ్యర్థి నీరు గంటి చంద్రశేఖర్, ఎంపీటీసీ అభ్యర్థులను గెలిపించమని ఓటర్లను అభ్యర్థించారు. మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుకు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ ప్రచారంలో దేవాంగం బండా శివప్రసాద్, గూడూరు రమేష్, శ్రీనివాసులు, పురుషోత్తం రెడ్డి ఉన్నారు.

నేర పరిశోధనలో రాయదుర్గం పోలీసులకు కేంద్ర స్థాయి గుర్తింపు

...బెస్ట్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో సీఐ వెంకటరమణ, ఎస్ఐ నాగమధుకు దక్షత పత్రాలు



డి హిరేహాల్ అక్టోబర్ 31 (సీమవార్త): నేరాల దర్యాప్తులో ప్రతిభ, వృత్తి నైపుణ్యం కనబరిచిన రాయదుర్గం పోలీసు అధికారులకు కేంద్ర హోంశాఖ నుంచి అరుదైన గుర్తింపు లభించింది. రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ, కనేకల్ ఎస్ఐ నాగమధు బెస్ట్ ఇన్వెస్టిగేషన్ విభాగంలో దక్షత పత్రాలకు ఎంపికయ్యారు. విధి నిర్వహణలో భాగంగా చేపట్టిన నేర పరిశోధనలు, కేసుల దర్యాప్తులో కనబరిచిన నైపుణ్యాన్ని పరిగణనలోకి తీసుకుని కేంద్ర హోంశాఖ ఈ గుర్తింపునిచ్చింది. ఇద్దరు పోలీసు అధికారులకు జాతీయ స్థాయిలో ప్రశంసలు దక్కడం రాయదుర్గం పోలీసు వర్గాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సమర్థవంతమైన దర్యాప్తునకు ఈ గుర్తింపు మరింత ప్రోత్సాహాన్నిస్తుందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎంపీటీసీలు, జడ్పిటిసి గా పోటీ చేస్తున్న చంద్రప్పను మెజారిటీతో గెలిపించాలని సీనియర్ టిడిపి నాయకుడు జక్కేపల్లి మాలే గౌడ్, అలియాస్ దేవి గౌడ, మండల వ్యాప్తంగా తిరుగుతూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వములో చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేస్తూ విస్తృతంగా ప్రచార కార్యక్రమం చేస్తున్నారు. జెడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న చంద్రప్ప విజయాన్ని ఆకాంక్షిస్తూ మండల వ్యాప్తంగా సుడిగాలి పర్యటన చేపట్టారు. అదేవిధంగా మలవాయి ఎంపీటీసీగా పోటీ చేస్తున్న నారాయణ గౌడును భారీ మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వములో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని దానిలో దిష్టించుకున మరొక్కసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల విద్యార్థి యువజన సమాఖ్య (పీఎస్‌వైఎఫ్) రాష్ట్ర కన్వీనర్ కత్తి ఓబులేసు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) జిల్లా కన్వీనర్ జగదీష్ డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాలలోకి చెట్లను కోసే యంత్రంతో ప్రవేశించిన వ్యక్తి తరగతి గదిలోని విద్యార్థినులను భయభ్రాంతులకు గురిచేసి ఒక విద్యార్థినిపై దాడికి పాల్పడటంతో పాటు, అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో విద్యార్థినిపై కూడా దాడి చేయడం ఆందోళనకరమన్నారు. విద్యార్థినులపై దాడులు పెరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. పాఠశాలల్లో బాలికలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిని కఠిన చట్టాల కింద అరెస్టు చేసి బాధిత విద్యార్థినులకు రక్షణ కల్పించాలని పోలీసు ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రిని కోరారు.

సహకార సంఘాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం



ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): వైఎంఆర్ కాలనీలోని ది ప్రొద్దుటూరు కో ఆపరేటివ్ సొసైటీ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నంద్యాల రాఘవరెడ్డి మాట్లాడుతూ సుమారు 76 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సహకార సంఘం గతంలో ఎందరో ప్రముఖుల సేవలతో అభివృద్ధి చెందిందన్నారు. సుమారు 12 వేల మంది సభ్యులతో మూడు కాలనీలను ఏర్పాటు చేసి, సంస్థను ప్రగతి పథంలో నడిపించారని గుర్తుచేశారు. అయితే ఇటీవల చోటుచేసుకున్న అవకతవకలతో అభివృద్ధి కుంటుపడటంతో పాత పాలకమండలిని రద్దు చేసి, ఓబుళరెడ్డి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త పాలకమండలి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. నూతన చైర్మన్ ఓబుళరెడ్డి మాట్లాడుతూ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన తనకు ఎమ్మెల్యే సహకారంతో సొసైటీ అభివృద్ధికి బాధ్యతలు చేపట్టే అవకాశం లభించిందన్నారు. తనతో పాటు నాగిరెడ్డి, శ్రీనివాసులు, చంద్రమోహన్‌రెడ్డి, వద్ది ఓబులేసులతో పాలకమండలి ఏర్పాటైందని తెలిపారు. సొసైటీ ఖాతాలను పరిశీలించగా ఆర్థికపరంగా పటిష్టంగా ఉన్నట్లు గుర్తించామని, బైలాలో అవసరమైన మార్పులు చేసి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం మాన్యువల్ విధానంలో ఉన్న ఖాతాలను కంప్యూటరీకరించడంతో పాటు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, మొండి బకాయిల వసూలుకు చర్యలు చేపడతామన్నారు. సభ్యులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మార్కెట్ యార్డు ఇన్‌చార్జి చైర్మన్ పట్నం లక్ష్మణ్ కుమార్, నూతన పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కాలనీలో ఎంపీటీసీ అభ్యర్థి హనుమంత ఇంటింటి ప్రచారం

...ఓటర్లను నేరుగా కలిసి మద్దతు కోరిన అభ్యర్థి



డి.హీరేహాల్, అక్టోబర్ 31 (సీమవార్త): మండల కేంద్రంలోని స్థానిక బీసీ కాలనీలో ఎంపీటీసీ అభ్యర్థి హనుమంత శనివారం ఎన్నికల ప్రచారాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కాలనీలోని ప్రధాన వీధులతో పాటు అంతర్గత వీధుల్లోనూ పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. స్థానికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, కాలనీలో నెలకొన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించి ఎంపీటీసీగా గెలిపించాలని హనుమంత ఓటర్లను కోరారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఓటర్లను కలిసి తనకు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మకాసి జయరాం, చెలిమె చంద్రబాబు, గంటే రవీంద్ర, గోవింద, గోవర్ధన, ఎర్రిస్వామి, గంటె అంజి, ఎలంజి కృష్ణయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం మండలంలో జోరుగా వైఎస్సార్‌సీపీ జెడ్పీటీసీ అభ్యర్థి అరుణమ్మ ఎన్నికల ప్రచారం

రేగాటిపల్లితో పాటు పలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థన

ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన పొందుతున్న అప్పి రెడ్డి గారి అరుణమ్మ

సంక్షేమ పథకాలే వైఎస్సార్‌సీపీని గెలిపిస్తాయి: అరుణమ్మ



ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త : ధర్మవరం మండల పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ (జెడ్పీటీసీ) వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని, రేగాటిపల్లి గ్రామానికి చెందిన అప్పిరెడ్డిగారి అరుణమ్మ ఎన్నికల ప్రచారం మండల వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా ఆమె తన స్వగ్రామమైన రేగాటిపల్లితో పాటు మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుసుకుంటున్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి అరుణమ్మ మరియు వైయస్సార్సీపి రాష్ట్ర నాయకులు సురేష్ రెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ధర్మవరం రూరల్ మండలం ఏలుకుంట్ల గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గనే నాయక్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ధర్మవరం రూరల్ మండలం జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అరుణమ్మను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ధర్మవరం మండలం మరింత అభివృద్ధి చేయడం కొరకు సహకరించాలని గ్రామస్తులను కోరారు.గ్రామాల్లోకి ప్రచార రథం చేరుకోగానే మహిళలు, పార్టీ కార్యకర్తలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ, వృద్ధులు, మహిళల ఆశీస్సులు తీసుకుంటూ వైఎస్సార్‌సీపీ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా అప్పిరెడ్డిగారి అరుణమ్మ మాట్లాడుతూ... వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందాయని, అదే ఈ ఎన్నికల్లో తమను భారీ మెజార్టీతో గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తాను నిరంతరం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ ప్రచార కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ పరిధిలోని గ్రామ కమిటీల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు పాల్గొని అభ్యర్థి అరుణమ్మ కి మద్దతుగా నిలిచారు.

విధి నిర్వహణలో పారిశుద్ధ కార్మికుడు కేశగాళ్ల నాగేంద్ర మృతి

నాగేంద్ర మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన సిఐటియు,మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు





ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త : ధర్మవరం పట్టణంలో విధి నిర్వహణలో ఉంటూ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడు కేశగాళ్ల నాగేంద్ర శుక్రవారం మృతి చెందారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతినితెలియజేసిన, సిఐటియు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు.విధి నిర్వహణలో ఉంటూ తుదిశ్వాస విడిచిన మున్సిపల్ పారిశుద్ధ్యవిభాగంలోని ఆప్కాస్ కార్మికుడు కేశగాళ్ల నాగేంద్ర, మృతుడికి మట్టి మట్టిఖర్చులకు గాను ప్రభుత్వం ద్వారా 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ నగదును సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేకల బాబు, బి,నాగరాజు, కోశాధికారి ఎం,నాగభూషణ, ముత్యాలు మృతి చెందిన నాగేంద్ర కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

షాహిదా ను గెలిపిస్తాం.. సైకిల్ గుర్తుకు ఓటేస్తాం.

... గోరంట్ల లో ప్రచారంలో దూసుకుపోతున్న...5 వ టిడిపి ఎంపీటీసీ షాహిదా .

.... అండగా ప్రచారంలో పాల్గొంటున్న కూటమినేతలు.



గోరంట్ల అక్టోబర్ 31 సీమ వార్త. గోరంట్ల పట్టణంలోని ఐదవ ఎంపీటీసీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షాహిదను గెలిపించుకుంటామని సైకిల్ గుర్తుకు ఓటేస్తామంటూ ఆ ప్రాంత ప్రజలు షాహిదాకు అండగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని మదీనా మసీదు ప్రాంతంలో మండల మైనార్టీ నాయకుడు అజంతుల్లా, జిలాన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, నూరు మొహమ్మద్, సుబ్బరాయుడు, వృషభ దేవుడు, నాగమణి, చాంద్ బాషా, షామీర్, అమానుల్లా, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

అలివేలమ్మ ప్రచారానికి విశేష ప్రజాదరణ.

.... గోరంట్ల 3 వ ఎంపీటీసీ అలివేలమ్మ గెలుపే లక్ష్యంగా ప్రచారం.

.... టిడిపి నేత ఈశ్వర అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం... అండగా నిలిచిన కూటమి నేతలు.



గోరంట్ల అక్టోబర్ 31 సీమ వార్త గోరంట్ల మండలం గోరంట్ల పట్టణంలో 3 వ ఎంపీటీసీ అభ్యర్థి జ్వాలా అలివేలమ్మ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో జనం జేజేలు పలుకుతున్నారు. అత్యధిక మెజారిటీ నే లక్ష్యంగా ఎంపీటీసీ అభ్యర్థి అలివేలమ్మ భర్త ఈశ్వర అధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి అలివేలమ్మ సైకిల్ గుర్తు మరియు జడ్పీటీసి అభ్యర్థి దాసరి సునేత్ర కు గ్లాస్ గుర్తుకు ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుకుంటూ కూటమి నాయకుడు శిరిడి సాయి కాలనీ మరియు బూడిదిన్న ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిధర్ గౌడ్, జయరాం, కమ్మ బాలకృష్ణ, డీలర్ రమేష్, రాజీవ్ కాలనీ సద్దాం, నిమ్మల కృష్ణమూర్తి,, కురవ మల్లికార్జున, త్యాగరాజు, వాటర్ ప్లాంట్ కలీం, తదితరులు ప్రచారంలో పాలు పంచుకున్నారు. కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని సంక్షేమ పథకాలు మీ గుమ్మం చేరుతాయని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం... అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తాం.

.... గోరంట్ల 1 వ ఎంపీటీసీ పరిధిలో జనసేన అభ్యర్థి పాగుతోట వెంకటేష్ విస్తృత ప్రచారం.

.... అండగా ప్రచారంలో పాల్గొన్న జనసేన జిల్లా కార్యదర్శి సురేష్.





గోరంట్ల అక్టోబర్ 30 సీమ వార్త స్థానిక సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని జనసేన పార్టీ అభ్యర్థి పాగుతోట వెంకటేష్ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గోరంట్ల ఒకట వ జనసేన పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి పాగు తోట వెంకటేష్ గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి సమాజానికి అవసరమైన నేత ను ఎన్నుకున్నామంటూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు జనసేన పార్టీ నాయకులు. ఈ సందర్భంగా ఒకటవ ఎంపిటిసి పరిధిలోని మోహన్ రావు కాలనీ చౌడేశ్వరి కాలనీ, మూలభావి వీధి, కొలిమి చింతమాను వీధి తదితర ప్రాంతాల్లో జనసేన అభ్యర్థి వెంకటేష్ జన సైనికులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రచారంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సురేష్ అభ్యర్థి ప్రచారానికి అండగా నిలుస్తూ జనసేన అభ్యర్థిని గెలిపిస్తే ఇంటింటికి సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళ కావేరి,గోవిందప్ప, శ్రీరాములు, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా దళిత సామాజిక వర్గం

వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్ హలుకూరు కాంతరాజు



అమరాపురం అక్టోబర్ 31 ప్రభాతవార్త మండల పరిధిలోని హలుకూరు గ్రామంలో దళితుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాగేష్, రాష్ట్ర మైకాపా బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు అమరాపురం మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు వాగేష్, కాంతరాజులు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దళితులు ఎల్లవేళలా అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. జగన్ తండ్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతి దళితులకు ప్రత్యేక కాలోనీలను ఏర్పాటు చేసి దళితుల అభివృద్ధికి కృషి చేసినట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. అమరాపురం మండల కేంద్రంలో గత వైకాపా ప్రభుత్వ హ్యాంలో అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటుకు కృషి చేశామని సందర్భంగా వాగేష్ తెలిపారు. అనంతరం వైకాపా జడ్పిటిసి అభ్యర్థి హలుకూరు కాంతరాజు మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా ప్రజాసేవయే లక్ష్యంగా పనిచేసిన తనకు జడ్పిటిసి అభ్యర్థిగా వైకాపా అధికారంలో లేని సమయంలో అవకాశం వచ్చినట్లు తనకు ప్రతి ఒక్కరూ ఆశీస్సులు అందించాలని ఈ సందర్భంగా వేడుకున్నారు. విద్యా, వైద్య, క్రీడలు వివిధ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వంటి అనేక కార్యక్రమాలకు తన కష్టార్జితంతో కూడిన డబ్బులతో ప్రజలకు సేవ చేశానని దీనికి ప్రతిఫలంగా ఒక్క ఓటును ఫ్యాన్ గుర్తుకు తనకు మరియు 16 మంది ఎంపీటీసీలకు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తను చేసిన అనేక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా కాంతరాజు దళితుల ఆత్మీయ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా టిడిపి కాంగ్రెస్ పార్టీల నుండి వైకాపా పార్టీలో చేరారు. వారికి వైకాపా కండువా వేసి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, రాష్ట్ర ఎస్సీ సెల్ వైకాపా ప్రధాన కార్యదర్శి బిహెచ్ రాయుడు, మాజీ వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి,రంజిత్ కుమార్, నియోజకవర్గ ఎస్సీ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, నియోజకవర్గ ఉపాధ్యాయ వైకాపా అధ్యక్షుడు కృష్ణమూర్తి, మాజీ సర్పంచులు ప్రసాద్ ,జోగేంద్ర, జెకె మూర్తి,మాజీ ఎంపిటిసి ధనుంజయ, నరసింహమూర్తి, తిప్పేస్వామి, ఎస్సీ సెల్ మండల వైకాపా అధ్యక్షుడు సురేష్, మండల వైకాపా బూత్ కన్వీనర్ రామ్మూర్తి, వైకాపాఎంపిటిసి అభ్యర్థులు తిప్పేస్వామి, గాదిరప్ప, రాజేష్, బీడీ మూర్తి, అనిత కాంతరాజు, మాజీ వార్డ్ మెంబర్ పేలుబండవిశ్వనాథ్, వైకాపా యువ నాయకుడు ఆకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

గౌడనకుంటలో ఇంటింటికి టిడిపి నాయకుల ఎన్నికల ప్రచారం



అమరాపురం అక్టోబర్ 31 సీమవార్త అమరాపురం మండల పరిధిలోని తమ్మడేపల్లి తెలుగుదేశం పార్టీ ఎంపీటీసీ-2అభ్యర్థిని లతనాగరాజు శనివారం గౌడనకుంట, దేవగానపల్లిగ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని గెలుపే లక్ష్యంగా నిర్వహించారు. ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థించారు. ముఖ్యంగా గ్రామంలో మౌలిక వసతులను రోడ్లు, ప్రజలకు త్రాగునీరు, ఇండ్లు పింఛన్లు కూటమి ప్రభుత్వం ద్వారా కృషి చేస్తామని తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రజలకు హామీ ఇచ్చారు. తనతో పాటు కూటమి జడ్పిటిసి అభ్యర్థి శివరుద్రప్పకు, తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు.ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంలో గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రతి ఇంటికి వస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి అభివృద్ధి చేయడంలో విఫలమైనట్లు తెలియజేశారు. ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సీనియర్ నాయకుడు విశ్వేశ్వర, టిడిపి పంచాయతీ టి. నాగరాజు, బూత్ కన్వీనర్ రామలింగేశ్వర, నాగేశ్వర,చెరువు సంఘం అధ్యక్షుడు గురుసిద్దప్ప, ఎస్సీ సెల్ పంచాయతీ కార్యదర్శి నాగేంద్రప్రసాద్, మాజీ ఎంపిటిసి లింగరాజు, మండల డీలర్ల సంఘం ఉపాధ్యక్షుడు స్టూడియో హనుమంతు, డీలర్ నవీన్ కుమార్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

రాప్తాడు విద్యార్థినిపై దాడి చేసిన నిందితుని కఠినంగా శిక్షించాలి

పి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

రాప్తాడు లో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని దాడి పై విద్యార్థి సంఘాలు మండిపాటు

రాష్ట్రంలో మహిళా విద్యార్థులకు రక్షణ లేకుండా పోయింది

అధికారుల నిర్లక్ష్యంతోనే చదువుతున్న తరగతి గదిలోకి వచ్చి దుండగుడు దాడి.



ధర్మవరం రూరల్ అక్టోబర్ 31 సీమ వార్త : అనంతపురం జిల్లా రాప్తాడు మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని పై దుండగులు దాడి చేయడం చాలా బాధాకరం.. ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిపై తరగతి గదిలోకి దుండగులు ప్రవేశించి చెక్క మొద్దులు కోసే మిషన్ (రంపం) తో దాడికి పాల్పడినారు అంటే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో ఆలోచించండి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది కనీసం చదువుకుంటున్న మహిళా విద్యార్థినులకు రక్షణ లేకుండా పోతావుంది.. తక్షణమే ఈ సంఘటన పైన రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలి డిమాండ్ చేశారు.. మహిళా విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పి.ఎస్.యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకే వెళ్లి విద్యార్థులపై దాడులు హత్యలు అత్యాచారాలు చేస్తూ ఉంటే ఈ రాష్ట్రంలో ఒక మహిళ హోం మినిస్టర్ ఉన్న స్పందించకపోవడం దారుణమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు కూతవేటకు దూరంలోనే పోలీస్ స్టేషన్ మరియు డిఎస్పీ కార్యాలయం ఉండటం గమనార్హం.తక్షణమే ఈ సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటూ ఆ విద్యార్థిని పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మంజుల నరేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

లింగల్లూరు, చిన్నమంతూరులో వైఎస్సార్సీపీ ప్రచారం కు భారీ స్పందన..

గడపగడపకు వెళ్లి ఓటర్లతో మమేకమైన జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు





రొద్దం, అక్టోబర్ 31(సీమవార్త): రొద్దం మండలం చిన్నమంతూరు, నల్లూరు గ్రామ పంచాయతీల పరిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థి హెచ్.నాగేంద్ర, ఎంపీటీసీ అభ్యర్థి పి.చిరంజీవి ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు గ్రామాల్లోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో చిన్న మంతూరు మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, నల్లూరు మాజీ సర్పంచ్ క్రిష్టప్ప అలాగే వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ అభ్యర్థుల నామినేషన్లకు అడ్డంకులు సృష్టించిన పోలీసులు



ప్రొద్దుటూరు, అక్టోబర్ 31, (సీమవార్త): తనకు, వైసీపీ నాయకుడు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డికి మధ్య విభేదాలు ఉన్నాయంటూ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవమని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు పోరెడ్డి నరసింహారెడ్డి ఖండించారు. రాజకీయ లబ్ధి కోసం తమ మధ్య విభేదాలు ఉన్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకుని అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తనను ప్రకటించారని, అభ్యర్థి ఎంపికలో ఓసీ కేటగిరీకి అవకాశం ఉంటే తనకు, ఓసీ మహిళకు అవకాశం ఉంటే రాచమల్లు రామదేవికి అవకాశం కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. టీడీపీ అధిష్ఠానం ఈ నెల 17న నంద్యాల రాఘవరెడ్డిని చైర్మన్ అభ్యర్థిగా ప్రకటించిందని పేర్కొన్నారు. ఈ నెల 18న వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సిద్ధమైన సమయంలో జమ్మలమడుగు ఎన్నికల పరిశీలకుడిగా ఉన్నాననే కారణంతో పోలీసులు తనను అడ్డుకున్నారని తెలిపారు. తన నామినేషన్‌తో పాటు వైసీపీ కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియకు కూడా ఆటంకాలు కల్పించి వారిని ఇబ్బందులకు గురిచేశారని పోరెడ్డి నరసింహారెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డి, శౌరి సుభాష్ రెడ్డి, ద్వార్శల గురునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచేపల్లి, బ్రాహ్మణపల్లి పంచాయతీలో జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులు ప్రచారం

-- అభివృద్ధి చూసి ఓటు వేయండి.. సిద్ధ లింగప్ప



సోమందేపల్లి అక్టోబర్ 31 సీమ వార్త సోమందేపల్లి మండల కేంద్రంలోని మంచేపల్లి, బ్రాహ్మణపల్లి పంచాయతీ గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి తెదేపా జడ్పీటీసీ అభ్యర్థి జయంతి సిద్ధలింగప్ప, ఎంపీపీ అభ్యర్థి నీరుగంటి చంద్రశేఖర్, 14 మంది కూటమి ఎంపీటీసీ అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.అభివృద్ధిని చూడండి భవిష్యత్ కు నాంది పలకండని పిలుపునిచ్చారు.చల్లాపల్లి రామకృష్ణ, నగేష్,ఇర్ఫాన్, షఫీ, అనసూయమ్మ, భాను, గంగాధర్, అనసూయ, నాగరత్నమ్మ తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

భూధిపల్లి, శేషాపురంలో ఫ్యాన్ నేతల ప్రచారం

వైసీపీ జడ్పీటీసీ, ఎంపీటీసీ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



రొద్దం, అక్టోబర్ 31 (సీమవార్త): రొద్దం మండలంలోని బుధిపల్లి, శేషాపురం గ్రామాల్లో వైసీపీ జడ్పీటీసీ అభ్యర్థి కలిపి నాగేంద్ర, ఎంపీటీసీ అభ్యర్థి అశ్వర్థ నారాయణ గెలుపు కోసం స్థానిక నాయకులు, యువత, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి జడ్పీటీసీ అభ్యర్థి కలిపి నాగేంద్రను, ఎంపీటీసీ అభ్యర్థి అశ్వర్థ నారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని భారీ ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైసీపీ అభ్యర్థుల గెలుపుతో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, రాజన్న రాజ్యం రావాలంటే క్షేత్రస్థాయి నుంచి పార్టీ పటిష్టం కావాలని, అందుకోసం అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


అనవాయితీకి మంగళం.. ఓటరు ఆశలు గల్లంతు

తాయిలాలు సన్నగిల్లడంతో రాజకీయ పార్టీలపై విమర్శలు



తాడిపత్రి, అక్టోబర్ 31, సీమ వార్త తాడిపత్రి మున్సిపల్ ఎన్నికల వేళ డబ్బుల పంపిణీ చేస్తున్న తీరుపై ఓటర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రతి ఎన్నికల్లో ఆనవాయితీగా వస్తున్న తాయిలాలు ఈసారి సన్నగిల్లడంతో ఓటర్లు బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల వేళ వచ్చే డబ్బులతో కుటుంబ అవసరాలు తీరుతాయని ఆశపడ్డ పేద, మధ్య తరగతి కుటుంబాల ఆశలపై రాజకీయ పార్టీలు నీళ్లు చల్లాయనే చర్చ జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలలో ఒక పార్టీ వారేమో డబ్బుల పంపిణీకే చేతులెత్తేయగా, మరో పార్టీ వారు కేవలం నామమాత్రంగా ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఓటర్లు వాపోతున్నారు.ప్రస్తుతం మండిపోతున్న నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరల నేపథ్యంలో ఎన్నికల డబ్బులతో కాస్త ఉపశమనం కలుగుతుందని ఆశపడ్డ ఓటర్ల ఆశలకు గండి పడిందని చెబుతున్నారు. “ఈ డబ్బుతో ఏం వస్తుంది.. కూరగాయలకు కూడా సరిపోదు” అంటూ మహిళా ఓటర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బుల పంపిణీలో డొల్లతనం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందని, ఎన్నికల ముందు హడావుడి చేసే నాయకులు ఓటర్లకు ఇచ్చే సమయంలో మొహం చాటేస్తున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది.

ఖైరతాబాద్ లో మారుతున్న సమీకరణాలు



హైదరాబాద్ : రాజకీయం ఎపుడూ ఒకేలా ఉండదు. అది మారుతూ ఉంటుంది. ప్రజాభిప్రాయం నిరంతరం గతులు మార్చుకుంటుంది. 2023లో కేసీఆర్ ఓడిపోగానే ఆయన పని అయిపోయింది అని అన్న వారు ఉన్నారు. 2024 లో లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి ఒక్క పార్లమెంట్ సీటు కూడా రాలేదు, ఆ తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ రెండు ఎమ్మెల్యే సీట్లకు జరిగిన ఉప ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కి చేదు అనుభవాలు ఎదురయ్యాయి. కానీ అది నిజం కాదని తాజాగా ఖైరతాబాద్ లో ఒక ప్రముఖ సర్వే సంస్థ ఆర్ఆర్ నిర్వహించిన దాంట్లో తేలింది. ఇందులో విశ్లేషణలు చూస్తే కనుక బీఆర్ఎస్ దే మరోసారి తెలంగాణాలో అధికారం అన్నది తేలుతోంది. లిట్మస్ టెస్ట్ గా రేపు జరగబోయే ఖైరతాబాద్ ఉప ఎన్నికల ఫలితం ఉండబోతోంది అని ఈ సర్వే స్పష్టం చేసింది.

ఖైరతాబాద్ ఉప ఎన్నికల గురించి జనాభిప్రాయాన్ని ఆర్ ఆర్ సర్వే చాలా లోతుల్లోకి వెళ్ళి రాబట్టింది. దానిలో కేసీఆర్ పాలన గురించి జనాలను ప్రశ్నించినపుడు అత్యధిక శాతం ఆయన హయాంలో బాగుంది అని చెప్పారు. అంతే కాదు 2028 లో జరిగే ఎన్నికల్లో సీఎం ఎవరు అంటే కేసీఆర్ అని ఏకంగా 53.84 శాతం మంది ఓటేశారు. ఇక ప్రస్తుతం సీఎం గా ఉన్న రేవంత్ రెడ్డికి 20.87 శాతం మద్దతు తెలిపితే బీజేపీ ఫైర్ బ్రాండ్, కేంద్ర మంత్రి బండి సంజయ్ తదుపరి సీఎం అంటూ కేవలం 14.30 మంది చెప్పారు. మరో కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డికి 4.39 శాతం లభించింది. ఈ సర్వే ప్రకారం చూస్తే కనుక అందరి కంటే చాలా దూరంలోనే కేసీఆర్ నిలిచి తెలంగాణా ప్రజల అభిమానం అందుకున్నారు అని అర్ధం అవుతోంది. అంతే కాదు కేసీఆర్ పరిపాలన ఉత్తమంగా ఉందని, అభివృద్ధి సంక్షేమం ఆయన హయాంలోనే బాగా జరిగాయని ఖైరతాబాద్ జనాలు బల్ల గుద్ది మరీ చెప్పారు. ఆర్ఆర్ సర్వే ప్రకారం చూస్తే రెండు సార్లు సీఎం గా చేసిన కేసీఆర్ కి మద్దతుగా 57.14 శాతం మంది నిలిచారు. అదే సమయంలో రేవంత్ రెడ్డి రెండున్నరేళ్ళ పాలన బాగుందని 21.97 శాతం మంది మాత్రమే మద్దతు ఇవ్వడం విశేషం. అంటే కాంగ్రెస్ ప్రభుత్వం తాము చెప్పుకుంటున్నట్లుగా తెలంగాణాలో అభివృద్ధి సంక్షేమం పట్ల జనం అంత సంతృప్తిగా లేరు అన్నది రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ఒక కీలక నియోజకవర్గం. రాజకీయంగా చైతన్యవంతమైన ఖైరతాబాద్ లో ఓటర్ల మనోభావాలు తెలియచేశాయని అంటున్నారు.

కేటీఆర్‌లో మార్పుకు కారణం ఏమిటీ



హైదరాబాద్ : గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇటీవల కాలంలో పదేపదే ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పొగుడుతున్నారు. తాజాగా తెలంగాణ భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేటీఆర్ చంద్రబాబు నాయకత్వాన్ని మరోసారి ఆకాశానికి ఎత్తేశారు. తెలంగాణ రాష్ట్రంలో కరువు తీవ్రంగా ఉందని.. ఏపీ రాష్ట్రంలో కూడా ఇలానే ఉన్నప్పటికీ.. చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా పరిపాలిస్తున్న నేపథ్యంలో.. ఏపీలో కరువు అనేది కనిపించడం లేదని.. ప్రతికూల పరిస్థితులనూ తనకు అనుకూలంగా మార్చుకున్నారని.. అది చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం అని కేటీఆర్ అంటున్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా కరువు ఉందని.. కానీ తెలంగాణలో దాని తీవ్రత అధికంగా కనిపిస్తోందని.. దీనంతటికీ ప్రధాన కారణం రేవంత్ రెడ్డి నిర్లక్ష్యమని కేటీఆర్ ఆరోపిస్తున్నారు.నీటిని సమర్థవంతంగా వాడుకోవడంలో చంద్రబాబు చాకచక్యాన్ని ప్రదర్శిస్తున్నారని.. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని చూపిస్తున్నారని.. ఏపీ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ.. నీటి నిల్వ.. నిర్వహణ విషయంలో చంద్రబాబు సమర్థత ప్రదర్శిస్తున్నారని.. రైతులను.. ప్రజలను ఆదుకుంటున్నారని కేటీఆర్ వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వం వల్ల.. ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల.. ప్రణాళికలు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం అవసరం లేదని.. కమిషన్ ఇస్తే సరిపోతుందని కేటీఆర్ వివరించారు. ప్రభుత్వ పనితీరు మీద రాజగోపాల్ రెడ్డి చేసిన కామెంట్లు బలమైన నిదర్శనమని కేటీఆర్ అన్నారు.కొండ సురేఖ తనకు క్షమాపణ చెప్పిన తీరుని కూడా కేటీఆర్ ప్రస్తావించారు. నిజం నిలకడగా ఉంటుందని.. మొన్న ఒక పత్రిక.. ఇప్పుడు కొండా సురేఖ క్షమాపణలు చెప్పారని వివరించారు. ఆమె ఇచ్చిన వివరణ చూడలేదని.. లేఖను పరిశీలించిన తర్వాత.. తమ న్యాయ బృందంతో చర్చించి.. తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు. రాజకీయంగా కక్ష సాధింపు చేసేందుకు.. తమపై అసత్యాలు ప్రచార చేసిన ప్రతి ఒక్కరు.. పశ్చాత్తాపంతో క్షమాపణలు చెప్పక తప్పదని కేటీఆర్ అన్నారు.కేటీఆర్ మీద ప్రభుత్వం ఫార్ములా ఈ రేస్ వ్యవహారంలో కేసు నమోదు చేసింది. దీనిపై కూడా కేటీఆర్ స్పందించారు. త్వరలోనే రేవంత్ బోనులో నిలబడక తప్పదని హెచ్చరించారు. పరిపాలన చేయడం చేతగాక ప్రతిపక్షాల మీద విమర్శలు చేస్తూ.. రేవంత్ కాలం గడుపుతున్నారని.. కరువులోన రైతులను ఆదుకోవడంలో రేవంత్ విఫలమయ్యారని.. ఇతర రాష్ట్రాల నుంచి నేర్చుకోవాల్సిన విధానాలను ఒంట పట్టించుకోవాలని సూచించారు. గతంలో చంద్రబాబును కేటీఆర్ విమర్శించారు. కెసిఆర్ కూడా విమర్శించారు. ఇప్పుడు వాస్తవం తెలుసుకొని చంద్రబాబు పరిపాలనను కొనియాడుతున్నారు. కేటీఆర్ విషయంలో సురేఖ కైతే ఏ విధంగా జ్ఞానోదయం కలిగిందో.. చంద్రబాబు విషయంలో కూడా కేటీఆర్ కు అదే విధంగా జ్ఞానోదయం కలిగిందని టిడిపి నేతలు అంటున్నారు.

కురవిలో స్కూల్ వ్యాన్ బోల్తా, 12 మంది విద్యార్థులకు గాయాలు..





కురవి : పాఠశాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంగా స్కూల్ వ్యాన్ ఎక్కిన చిన్నారులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థులతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 12 మంది చిన్నారులు గాయపడ్డారు. అయితే వ్యాన్ చెరువు శిఖంలోని బూరుగు చెట్టుకు తగిలి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టాటా ఏస్ వ్యాన్ శనివారం ఉదయం రేకుల తండాలో విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం కురవి, తిరుమలాపురం గ్రామాల్లో మరికొందరు చిన్నారులను ఎక్కించుకుని నల్లెల్లకు బయలుదేరింది. ఈ క్రమంలో తిరుమలాపురం శివారులోని పెద్ద చెరువు కల్వర్టు వద్దకు రాగానే వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు దిగి కల్వర్టు అంచు నుంచి కిందకు వెళ్లి చెరువు శిఖంలో బోల్తాపడింది. ఈ క్రమంలో అక్కడున్న బూరుగు చెట్టుకు వ్యాన్ తగిలి ఆగిపోయింది. వ్యాన్ చెట్టుకు తగిలి ఆగిపోవడంతో అందులోని చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చెట్టు అడ్డుగా లేకుంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో రేకుల తండాకు చెందిన రెండో తరగతి విద్యార్థిని దక్షిత, రామచంద్రాపురానికి చెందిన యూకేజీ విద్యార్థి వేదాంశ్, తిరుమలాపురానికి చెందిన వెల్లెను వేదాంశ్, కురవికి చెందిన కానుగంటి తన్మయి శ్రీతో పాటు మొత్తం 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కురవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్!: ప్రమాదం గురించి తెలియగానే పిల్లల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రైవర్ పందిరి రాజేష్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆరోపించారు. వాహనం నడుపుతున్న సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుంటాడని డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు అతడిపై దాడికి పాల్పడటం తో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కాగా, వ్యాన్ డ్రైవ ర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులను పాఠశాలకు తీసుకెళ్లే వాహనాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించ కూడదని, సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్

నిజామాబాద్ : జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహానుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన " స్టాచ్యూ ఆఫ్ యూనిటీ " పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించా రన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నా రన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైం దన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

ఊరు వాడ...జనంలో దూసుకుపోతున్న జనసేన.

....గోరంట్ల మండలం కమ్మవారిపల్లి పంచాయతీ ఎముకలగుట్టపల్లిలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి దాసరి సునేత్ర అనిల్ యాదవ్ ముమ్మర ప్రచారం.

.... పాల్గొన్న జనసేన మండలాధ్యక్షులు సంతోష్ కుమార్.





గోరంట్ల అక్టోబర్ 31 సీమ వార్త గోరంట్ల మండలం కమ్మవారిపల్లి పంచాయతీ పరిధిలోని ఎముకలగుట్టపల్లిలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి దాసరి సునేత్ర అనిల్ యాదవ్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను, మహిళలను, యువతను, పెద్దలను కలుసుకుంటూ కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి మద్దతు తెలియజేయాలని అభ్యర్థించార.జడ్పీటీసీ అభ్యర్థి దాసరి సునేత్ర అనిల్ యాదవ్ కి గాజు గ్లాసు గుర్తుపై, ఎంపీటీసీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు గ్రామస్తులతో మమేకమయ్యారు.ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బీజేపీ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, జనసైనికులు, తెలుగుదేశం శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటాం :- ఎంపీ పార్థసారథి

నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి: ఎంపీ



పెనుకొండ అక్టోబర్ 31 తెలుగు స్వరం: రాప్తాడులో విద్యార్థినిపై రంపంతో దాడి జరిగిన ఘటన అత్యంత బాధాకరమని హిందూపురం ఎంపీ బీకే. పార్థసారథి పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ బాధిత విద్యార్థిని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నిందితుడిని తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గాయపడిన విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని, విద్యార్థినుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని ఎంపీ కోరారు.

రాప్తాడు ఘటన రాక్షసత్వం..!!

-మొదటిపేజీ తరువాయి

ప్రాణాలను కాపాడేందుకు, వారికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. గాయపడిన ఇరువురు విద్యార్థినులు త్వరగా కోలుకునేలా వైద్య సేవలను నిరంతరం పర్యవేక్షించాలని, వారికి అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

చేసిన పనులే గెలిపిస్తాయి..!!

కూటమి ప్రభుత్వము చేసిన అభివృద్ధి పథకాలే అభ్యర్థుల విజయానికి నాంది.

ఎన్నికల ప్రచారంలో... జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు.

పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.





మడకశిర అక్టోబర్ 31 సీమ వార్త నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పథకాలే ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థుల విజయానికి నాంది అని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. శనివారం నియోజకవర్గంలో జోరుగా కూటమి జడ్పీటీసి ఎంపిటిసిల అభ్యర్థుల ప్రచారం నిర్వహించారు దానిలోని భాగంగానేమడకశిర రూరల్ మండలంలోని అన్ని పంచాయతీలలో ఘనంగా జడ్పీటీసి, ఎంపిటిసి అభ్యర్థుల ఎన్నికల ప్రచారం నిర్వహించి అభ్యర్థుల విజయానికి పూర్తిస్థాయిలో భరోసా కల్పించారు. పాల్గొన్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని మడకశిర రూరల్ మండలంలో కూటమి అభ్యర్థుల విజయం కోరుతూ ప్రతిష్టాత్మకంగా ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్ రాజు , మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి విచ్చేసి జోరుగా ప్రచారం చేపట్టారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమిదాల గొంది,బుల్లసముద్రం సి. కొడిగేపల్లి, చందకచెర్ల , చత్రం ,గంగుల వాయి పాల్యం ,గోవిందపురం, గౌడనహళ్లి,హరేసముద్రం, కె. గుండమాల,కదిరేపల్లి, కల్లుమర్రి , మనూరు, మెలవోయి,ఆర్. అనంతపురం , యెర్రబొమ్మనహళ్లి పంచాయతీ కేంద్రాలలోఈ ప్రచార కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థుల విజయాన్ని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అభ్యర్థి గుండుమల చంద్రప్ప, ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీలు మురళి, నరసింహమూర్తి, అనిత కరియన్న, దాసే గౌడ, బలరామప్ప, తిమ్మ రాజమ్మ వెంకటాద్రి, నారాయణ గౌడ్, సీనియర్ టిడిపి నాయకులు గుర్రపు కొండ డి పాండురంగప్ప, కన్వీనర్ నాగరాజు, సీనియర్ టిడిపి నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.